



విశ్వవిఖ్యాత యతిసార్వభౌములు, పరమహంస పరివ్రాజకాచార్యులు

**శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి దివ్య మంగళాశాసనములతో...**

శిష్యసులభులు, ప్రేమైకమూర్తి, పరమహంస పరివ్రాజకాచార్యులు

**శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్‌స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో** జరుగబోయే...

# భగవద్విషయ సమాపన మహోత్సవ శుభాహ్వానము

విలక్షణమైన శ్రీ వైష్ణవ సంప్రదాయంలో శ్రీమన్నారాయణుని దివ్యాయుధాలు, దివ్యాభరణాలు ఇత్యాది అంశలుగా పన్నిద్దరు ఆళ్వార్లు ఈ భువిపై అవతరించి 24 దివ్యప్రబంధాలను మనకు కృప చేసారు. ఈ ప్రబంధాలన్నింటిలోకి సామవేదసార తత్త్వమైనది మరియు సర్వేశ్వరుని స్వరూప రూప గుణ విభూతి ఐశ్వర్య దివ్యచేష్టితములు తప్ప మరే విషయాంతర స్పర్శ లేనటువంటిదైన మహోత్కృష్టమైన "తిరువాయ్మొళి" దివ్యప్రబంధాన్ని ఆప్తతములైన "స్వామి నమ్మాళ్వార్లు" మనకు అనుగ్రహించారు. మన విశిష్టాద్వైత సిద్ధాంత సంప్రదాయంలో ఈ తిరువాయ్మొళి దివ్యప్రబంధానికున్న ప్రాముఖ్యం కారణంగా మనకందరికీ ఈ పాశురాలు సులభంగా అర్థం కావడానికి మన పూర్వాచార్యులు ఐదు వ్యాఖ్యానాలను అనుగ్రహించగా, అన్నిటిలోకి "తగినది" అయిన "ఈడు" వ్యాఖ్యానానికే "భగవద్విషయం" అని పేరు. పరమోత్కృష్టమైన ఈ గ్రంథం శ్రవణం చేయడం వలన కలిగే దివ్యానుభూతి మాటలకందనిది! అనుభవించే వారికి మాత్రమే అవగతమయ్యే ఈ గొప్ప భాగ్యం ఆ శ్రీ శ్రియఃపతుల నిర్హేతుక కృపావిశేషంగా మనకు లభించింది.

నాలాయిర దివ్యప్రబంధాలను సంతపాఠంతో పాటు వ్యాఖ్యాన సహితంగా అర్థానుసంధానం చేయాలనే సత్సంకల్పంతో ది.26-03-2020న కేవలం 20మందితో ప్రారంభమైన మన యతిరాజనాథవల్లి గోష్ఠి నేడు 21,000 మంది భాగవతులతో పెరియగోష్ఠిగా మారింది. అలాగే ది.22-02-2021 నుండి ఆరంభమై ది.15-03-2024 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు అంతర్జాల నేపథ్యంలో జరిగే ఈ భగవద్విషయ కాలక్షేపంలో అంతర్జాతీయంగా అనగా వివిధ దేశాలనుండి సుమారు 3000 మంది భాగవతులు అన్వయించి భగవద్విషయ వైభవాన్ని శ్రవణం చేయడం నిజంగా భగవంతుని దివ్యానుగ్రహమే!

ఇప్పుడు వెయ్యి పాశురాల తిరువాయ్మొళి దివ్యప్రబంధం యొక్క వ్యాఖ్యానమైన ఈ భగవద్విషయ శ్రవణం ముగింపు దశకు చేరుకుంది. ఆళ్వారాచార్యుల అనుగ్రహంతో, పెద్దల మంగళాశాసనాలతో మూడు సంవత్సరాల మన సుదీర్ఘమైన భగవద్విషయ ప్రయాణపు ఆఖరి మజిలీకి చేరుకుంటున్నాము. ప్రపన్న జన కూటస్థులైన స్వామి నమ్మాళ్వార్ల కృపతో మనం భగవద్విషయ "పెద్ద శాత్తుముఱై"ని చక్కగా పెద్దల సమక్షంలో అంగరంగ వైభవంగా జరుపుకునే పర్వదినం వచ్చేసింది.

**ప్రతిష్ఠాత్మకమైన ఈ "భగవద్విషయ సమాపన మహోత్సవము"**
**శ్రీ అష్టాక్షరీ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో**
**ది. 28-03-2024 గురువారం ఉదయం 8-00 గంటల నుండి**
**ఎ ప్లస్ కన్వెన్షన్, బిగ్ 'సి' షోరూం ప్రక్కసందు,**
**బందరు రోడ్డు, విజయవాడ నందు జరుపుటకు పెరియపెరుమాళ్ నిర్ణయమైనది.**

కావున ఈ బృహత్కార్యక్రమంలో అన్వయించదానికి మీకందరికీ ఇదే హృదయపూర్వక ఆహ్వానము. అందరూ తప్పకుండా వచ్చి ఈ భగవద్విషయ సమాపన మహోత్సవంలో అన్వయించి, ఆచార్యుల అమూల్యమైన మంగళాశాసనాలను పొందవలసినదిగా వినయ వినమిత విజ్ఞాపనపూర్వక ఆహ్వానం చేస్తూ...

అడియేన్ రామానుజదాసి
(పసుమర్తి పద్మజ కుమారి)
**యతిరాజనాథవల్లి గోష్ఠి**

**తదీయారాధన :**
**మధ్యాహ్నం 12 గంటలకు**

గమనిక : భగవద్విషయం పది పత్తుల పరీక్షలలో అన్వయించిన వారికి భగవద్విషయ అధికరణ ధృవీకరణ పత్రములు (యోగ్యత పత్రములు – Certificates) శ్రీ అష్టాక్షరీ జీయర్ స్వామివారి శ్రీహస్తములతో అనుగ్రహించబడును.

**భగవద్విషయ సమాపన మహోత్సవమునకు వేంచేయు మహనీయులు**

శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామివారు, విజయవాడ
ఉ.వే. శ్రీమాన్ ఈయుణ్ణి శింగరాచార్య స్వామివారు, నరసాపురం
ఉ.వే. శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్య స్వామివారు, విశాఖపట్టణం
ఉ.వే. శ్రీమాన్ గుదిమెళ్ళ మురళీకృష్ణమాచార్యులవారు, భద్రాచలం
ఉ.వే. శ్రీమాన్ కొమాండూరు ఇళైయవిల్లి స్థలశాయి స్వామివారు, భద్రాచలం
ఉ.వే. శ్రీమాన్ వాధూల సముద్రాల శఠకోపాచార్య స్వామివారు, వరంగల్
ఉ.వే. శ్రీమాన్ మరుధూరి నరసింహాచార్యులుగారు, మంగళగిరి
ఉ.వే. శ్రీమాన్ చించాపట్టణ గోమఠం మోహనాచార్యులవారు, తెనాలి

వివరములకు సంప్రదించవలసిన వారి పేర్లు:

| | |
|---|---|
| శ్రీమతి వోలేటి ఉషారాణి గారు | – 8520899286 |
| శ్రీమతి చిట్టిప్రోలు పద్మశ్రీ గారు | – 8008834267 |
| శ్రీమతి చీదెళ్ళ సుజాత గారు | – 9490428248 |
| శ్రీమతి చన్నగిరి వెంకట లక్ష్మీ దీప్తి గారు | – 9966888404 |
| శ్రీమతి గోళ్ళ శారదాదేవి గారు | – 9492481703 |
| శ్రీమతి భవిరిశెట్టి లక్ష్మీ చైతన్య గారు | – 6303141118 |
| శ్రీమతి పూరె పుష్పలత గారు | – 9347371535 |
| శ్రీమతి వల్లభనేని పద్మజ గారు | – 8886917344 |
| శ్రీమతి శ్రీసువర్ణ గారు | – 8790783395 |
| శ్రీమతి పద్మారెడ్డి గారు | – 8008153414 |





# శ్రీమతి పసుమర్తి పద్మజకుమారి రామానుజదాసి

ఆన్లైన్లో ప్రతినిత్యం 500 మందికి నాలాయిర దివ్యప్రబంధ సంత మరియు వ్యాఖ్యాన సహితంగా కాలక్షేపం అనుగ్రహిస్తున్నారు. ఔత్సాహికుల కొరకు వారి ఆన్లైన్ తరగతుల సమాచారం:

**FCC LINK:** https://join.freeconferencecall.com/ppk05052

(ప్రతిరోజు మద్యాహ్నం 3:30 గంటల నుండి 4:30 గంటల వరకు)

**TELEGRAM LINK:** https://t.me/joinchat/LyoBXhelW-PjquDKSmVXfw

**YOUTUBE LINK:** https://www.youtube.com/channel/UCjt5wxMPOBZCmJ2Ww8bh6ng



**శ్రీశ్రీశ్రీ త్రిదండి**
**శ్రీమన్నారాయణ రామానుజ**
**చిన్నజీయర్ స్వామివారి**
**మఙ్గళాశాసనాలతో...**

**శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి వారి మఙ్గళాశాసనములు**

జై శ్రీమన్నారాయణ

శ్రీమతే రామానుజాయ నమః

భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ

శ్రీ భక్తిసార కులశేఖర యోగివాహాన్

భక్తాంఘ్రిరేణు పరకాల యతీన్ద్ర మిశ్రాన్

శ్రీమత్పరాఙ్కుశ మునిం ప్రణతోస్మి నిత్యమ్||

అస్మద్గురుభ్యోనమః

ప్రియ భగవద్బంధువులారా!

శ్రీమతి పసుమర్తి పద్మజ కుమారి గారి ద్వారా భగవద్విషయం పదవ పత్తును కూడా మీరు సాంగోపాంగంగా శ్రవణం చేసారు. గత మూడు సంవత్సరాలుగా అకుంఠితమైనటువంటి దీక్ష తోటి మధ్యాహ్న వేళ ఆన్లైన్ లో మీరు సత్కాలక్షేపం చేస్తున్న విషయం లోకానికి తెలుసు. ఇది చాలా సజావుగా సాగుతోంది. పెద్దలు కూడా ఆనందించేటంత వైభవంగా సాగడం చాలా గొప్ప విషయం.

కాగా ఈ పదవ శతకం అత్యంత ప్రధానమైనటువంటిది. ఇందులో మొట్టమొదటి దశకం "తాళతామరై"లో ఆళ్వార్లు శ్రీ వైకుంఠ భువన క్షేత్రానికి త్వరగా వెళ్ళిపోవాలనే ఆర్తితో ఉన్నారు. అలా వెళ్ళేటప్పుడు మధ్యలో అవరోధం కలిగించేటటువంటి అవిద్యాదులు ఏమైనా ఇబ్బంది పెడతాయేమోనని భయపడినవారు కావడం చేత వారికి కాలమేఘం వంటి, ఉదారుడైనటువంటి సర్వేశ్వరుడు దర్శనమిచ్చాడు. వెంటనే స్వామిని ప్రార్థించేరు ఆళ్వార్లు.



"తాళతామరై తడమణి వయల్ తిరుమోగూర్...." అంటూ పాశురాలను పాడుతూ... తిరుమోగూర్ క్షేత్రంలో వేంచేసి ఉన్నటువంటి పెరుమాళ్ళు తమ పరమపద ప్రయాణమార్గానికి అడ్డుగా ఉండే అవిద్యాదులను తొలగించి సజావుగా ప్రయాణాన్ని కొనసాగించే ఉదారుడు అని స్వామిని కొనియాడారు. ఎప్పుడైతే తిరుమోగూర్ కాలమేఘ పెరుమాళ్ దర్శనం అయిందో, "పరమపదం వెళ్ళిన తరువాత ఏంచేయాలి?" అనే  అనుమానం కూడా తొలగిపోయింది.

ఆళ్వార్లకెప్పుడూ పెరుమాళ్ళకి సకలవిధ కైంకర్యం చేయాలి అని "ఒళివిల్ కాలమెల్లామ్ ఉడనాయ్ మన్నివఴువిలా వడిమై శెయ్య వేణ్డుమ్ నామ్" అంటారు. జరిగిన కాలం, జరుగుతున్న కాలం, జరుగబోయే కాలం అనే కాలనియతి లేకుండా భగవంతునికి కైంకర్యం చేయడమే లక్ష్యంగా కలిగినటువంటి వారు. అయితే పరమ పదం వెళ్ళిన తరువాత కదా చేయవలసింది! మరి అప్పటిదాకా ఇక్కడేం చేస్తాం? అంటూ కేరళ ప్రాంతంలో వేంచేసి ఉన్నటువంటి తిరువనన్తపురం క్షేత్రంలో శయనించి ఉన్న స్వామికి కైంకర్యం చేయాలి అని వారు ఆశించి "కెడుమిడరాయ వెల్లామ్| కేశవా వెన్న..." అంటూ రెండవ దశకంలో తిరువనన్తపురం లో వేంచేసి ఉన్న పెరుమాళ్ళను మానసికంగా సేవించారు.

ప్రత్యక్షంగా వెళ్ళి అక్కడ దర్శనం చేసుకుని కైంకర్యం చేద్దామనుకున్నారు కానీ ఆళ్వార్ల శరీరం కదలలేదు. దాంతో తిరువనన్తపురంలో వేంచేసి ఉన్న పెరుమాళ్ళ కైంకర్యం చేయలేకపోయానే అని, వెంటనే తామున్నటువంటి స్థితి తమకు తెలియడం చేత, "ఈ శరీర బంధం ఎంత ప్రతిబంధకమైంది, ప్రకృతి బంధించేసింది, భగవత్ కైంకర్యాన్ని దూరం చేసింది!" అని వారు విషాదాన్ని పొందారు. ఐతే ఈ విషాదం సామాన్యమైనది కాదు చాలా ఘోరమైన విషాదం! ఎంతగా దుఃఖించారంటే శ్రీ కృష్ణుని యొక్క విరహాన్ని భరించలేక ఐదు లక్షల మంది గోపికలు ఎంతటి విరహాన్ని అనుభవించారో ఆళ్వార్లు ఒక్కరే ఆ విశ్లేషదుఃఖాన్ని అనుభవించినట్లుగా "వేయ్ మరుత్తోళిణై మెలియుమాలో..." అనేటటువంటి మూడవ దశకంలో మనం దర్శిస్తాం.

తరువాత "వీడుమిన్ ముత్తవుమ్", "పత్తుడై అడియవర్ క్కెళియవన్" అనే దశకాలలో వలె, భగవంతుడు చాలా సులభుడు, అటువంటి స్వామిని భక్తి చేయడం చాలా సులభం, కనుక "నాది, నేను" అనేటటువంటి భావాన్ని విడిచి ఆయనకు మనం ప్రపత్తి చేయటం చాలా విశేషము అంటూ నాల్గవ దశకమైన "శార్వే"లో వివరించారు.

ఆళ్వార్లకు ఆర్తి పెరిగిన కారణంగా సర్వేశ్వరుడు కూడా వారిని పరమపదం తీసుకెళ్ళాలి అనుకున్నాడు. ప్రయాణంలో పిల్లలకి తల్లి జాగ్రత్త చెబుతూ... "నాన్నా! నేనొచ్చేదాకా జాగ్రత్తగా ఉండు! అల్లరి చేయకు! చదువుకో!" అని ఎలా చెప్తుందో,

అలాగే ఆళ్వార్లు కూడా "పరమ పదం వెళ్ళిపోతున్నాము కదా! ఈ సమాజం ఇన్నాళ్ళూ ఈ శరీరాన్ని ఆదరించింది. కనుక ఈ సమాజానికి ఓ సందేశమివ్వాలి" అని భావించి, కృష్ణుడి విషయంలో ఎలా ఉండాలో ఉపదేశం చేసారు. ఐదవ దశకంలో "కణ్ణన్ కழలిణై నణ్ణుమ్ మనముడైయీర్| ఎణ్ణుమ్ తిరునామమ్ తిణ్ణన్నారణమే..." అంటూ శ్రీకృష్ణుడి విషయంలో మనం దృఢమైనటువంటి అధ్యవసాయం కలిగి ఉండాలి అని ఉపదేశం చేసేరు.

పరమాత్మ ఆళ్వార్లను త్వరగా తీసుకువెళ్ళాలి అనుకున్నారు. ఆళ్వార్లు దానిని గమనించారు. "పరమపద ప్రయాణానికి నేనెంత తొందర పడుతున్నానో, నన్ను తీసుకు వెళ్ళటానికి పరమాత్మ కూడా అంతకంటే ఎక్కువ తొందర పడుతున్నాడు. కనుక నామీద ఆయనకు చాలా ప్రేమ ఉంది. నా యొక్క మనోభావాన్ని గౌరవించాడు ఆ స్వామి" అని తృప్తి పొందారు ఆరవ దశకమైన "అరుళ్ పెరువార్"లో.

సర్వేశ్వరుడు తమని శరీరంతో సహా పరమపదానికి తీసుకెళ్ళాలని ప్రయత్నించగా, ఆళ్వార్లు వారిని వారిస్తూ, "స్వామీ! ఈ శరీరంతోటి పరమపదం తీసుకెళ్ళవద్దు. హేయమైనటువంటి ఈ దేహం అక్కడ ప్రవేశించడానికి వీల్లేదు" అని భగవంతుడికి  సలహా ఇచ్చారు. పరమాత్మ ఆళ్వార్ల మాట విని వారి దేహాన్ని ఇక్కడే విడిచి ఆళ్వార్లని పరమపదం తీసుకువెళ్ళాలి అని భావించారు. దానితో "భగవంతుడు ఎంత ఆశ్రిత పారతంత్ర్యం కలిగినవాడు! అంతటి గొప్పవాడు, నా మాటలు విని పాటించేడే!" అని ఆళ్వార్లు పరమాత్మ యొక్క సౌలభ్య గుణాన్ని, ఆశ్రిత పారతంత్ర్య గుణాన్ని ఏడవ దశకమైన "శెజ్ఞోల్ కవికాళ్.."లో వివరించారు.

"పరమాత్మ నిర్హేతుకంగా నన్ను అనుగ్రహించాడు! ఏమి కారణం ఉందని పరమాత్మ నేను చెప్పినట్టుగా ఈ దేహం వద్దు, అంటే సరే అన్నాడు! పరమ పదం కావాలి అంటే తీసుకుపోతా అన్నాడు! నేను చెప్పినట్టుగా వింటున్నాడు, కారణమేమిటి?" అని ఆలోచించిన ఆళ్వార్లు అంతలోనే "కారణమేమీ లేదు! సహజ సిద్ధంగానే జీవులను నిర్హేతుకంగా కటాక్షించేవాడు పరమాత్మ. అలాంటి నిర్హేతుక కృపాసముద్రుడైన ఆ స్వామి తిరుమాలిరుఞ్జోలై క్షేత్రంలో వేంచేసి ఉన్నాడు" అంటూ ఎనిమిదవ దశకంలో ఆ స్వామి వైభవాన్ని వివరించారు. తొమ్మిదవ దశకం "శూழ்విశుమ్బు"లోకి వచ్చేసరికి పరమాత్మ ఆళ్వార్లను తీసుకెళ్తూ ఉండగా ఆ వెళ్ళేటటువంటి మార్గమైన "అర్చిరాది మార్గ" వైభవాన్ని వివరించారు.

ఇలా తాము అనుభవించినటువంటి అనుభవం అంతా కూడా కేవలం మానసికమైనదే కానీ ప్రత్యక్షమైనది కాదు,

దానిని ప్రత్యక్షంగా అనుభవించాలి అనే ఆళ్వార్ల ఆర్తిని గమనించిన పరమాత్మ వారిని తన తోటి చేర్చుకుని, ఆళ్వార్లకుండేటటువంటి ప్రాకృతికమైన దోషాన్ని అంతటినీ పోగొట్టి, పరమపదాన్నిచ్చి, అమితమైన ఆనందాన్ని కృప చేసినటువంటి వైభవం పదవ దశకం "మునియే"లో మనం దర్శిస్తాం.

ఇలాంటి అద్భుతమైనటువంటి విషయాలన్నిటినీ కూడా రోజూ మూడు నాలుగు పాశురాలను సేవిస్తూ, అర్థం చెప్తూ, అందులో వ్యాఖ్యానాన్ని వివరిస్తూ సుమారు రెండు గంటల సేపు ప్రతిరోజూ పద్మజ కుమారి గారు మంచి ప్రవచనాన్ని మీ అందరికీ వినిపించారు. మీరంతా కూడా మూడు సంవత్సరాల నుండి అవిచ్ఛిన్నంగా, ధారావాహికగా ఆనందంగా శ్రవణం చేసారు. ఈ నెల 28వ తారీఖున విజయవాడలో "పెద్ద శాత్తుముఱై" చేసుకోబోతున్నాం. వివిధ దేశాలలో ఉండేటటువంటి ఈ భగవద్విషయ కాలక్షేప పరులందరూ కూడా ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారు అని తెలిసి మేం చాలా సంతోషిస్తున్నాం. "భగవద్విషయ శాత్తుముఱై" చేసుకోవడమనేది మనం చేసుకున్న సుకృతం కాదు!సర్వేశ్వరుడి యొక్క దివ్యమైన అవ్యాజమైనటువంటి అనుగ్రహం!

భగవద్విషయం మాత్రమే కాక "రామానుజనూత్తన్దాది" వంటి ఎన్నో ప్రధానమైనటువంటి గ్రంథాలు మన శ్రీవైష్ణవ సంప్రదాయంలో ఉన్నాయి. వాటిని అన్నిటినీ కూడా ఇదే దీక్షతోటి మీరు పద్మజ కుమారి గారి ద్వారా శ్రవణం చేయండి.

ఇంత పెద్ద ఎత్తున యతిరాజనాథవల్లి గోష్ఠి వాళ్ళు చేస్తున్నటువంటి ఈ కాలక్షేపం ఇంతకు పూర్వం ఎక్కడా జరగలేదు! ఇకపై జరుగుతుందో లేదో మనం నిర్ణయం చెయ్యలేం! వేలాదిమంది భగవద్విషయాన్ని ఒకే వేదిక నుంచి వినడం చాలా గొప్ప విషయం. అలాగే సుమారు ఆరు ఏడు వందల మంది పరీక్షలు వ్రాయడం, ప్రతి ఒక్క శతకం కాగానే అందులో ప్రశ్నోత్తర రూపాలతో కూడినటువంటి పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. సంప్రదాయానికి చాలా గొప్ప విషయమిది. ఆ పరీక్ష వ్రాసిన వారందరికీ రేపు సర్టిఫికేట్స్ కూడా శ్రీమదష్టాక్షరీ పీఠం నుంచి ఇవ్వడం జరుగుతుంది. చాలా అద్భుతమైనటువంటి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని యతిరాజనాథవల్లి గోష్ఠి నిర్వహిస్తోందని చెప్పడం అతిశయోక్తి కాదు. కనుక మీ గోష్ఠి సభ్యులందరికీ మేము అనేకానేక మఙ్గళాశాసనాలు తెలియజేస్తున్నాం. ప్రత్యేకంగా శ్రీమతి పసుమర్తి పద్మజ కుమారి గారికి "ఆ సర్వేశ్వరుడు సంపూర్ణమైనటువంటి ఆరోగ్యాన్ని, మనశ్శాంతిని ఇవ్వాలని, ఇలాగే జీవితకాలం సత్కాలక్షేపం కొనసాగిస్తూ సమాజానికి మంచి ఆదర్శమైనటువంటి స్థితిలో వారు నిలవాలి" అని అనేకానేక మఙ్గళాశాసనాలు చేస్తున్నాం.

జై శ్రీమన్నారాయణ

# ముందుమాట

అస్మద్గురుభ్యోనమః

శ్రీమతే రామానుజాయ నమః

విలక్షణమైన శ్రీ వైష్ణవ సంప్రదాయంలో శ్రీమన్నారాయణుని దివ్యాయుధాలు, దివ్యాభరణాలు ఇత్యాది అంశలుగా పన్నిద్దరు (12 మంది) ఆళ్వార్లు ఈ భువిపై అవతరించి 24 దివ్యప్రబంధాలను మనకు కృప చేసారు. ఈ ప్రబంధాలన్నింటిలోకి సామవేదసార తత్వమమైనది మరియు సర్వేశ్వరుని స్వరూప రూప గుణ విభూతి ఐశ్వర్య దివ్యచేష్టితములు తప్ప మరే విషయాంతర స్పర్శ లేనటువంటిదైన మహోత్కృష్టమైన "తిరువాయ్మొళి" దివ్యప్రబంధాన్ని ఆప్తతములైన "స్వామి నమ్మాళ్వార్లు" మనకు అనుగ్రహించారు. మన విశిష్టాద్వైత సిద్ధాంత సంప్రదాయంలో ఈ తిరువాయ్మొళి దివ్యప్రబంధానికున్న ప్రాముఖ్యం కారణంగా మనకందరికీ ఈ పాశురాలు సులభంగా అర్థం కావడానికి మన పూర్వాచార్యులు ఐదు వ్యాఖ్యానాలను అనుగ్రహించగా, అన్నిటిలోకి "తగినది" అయిన "ఈడు" వ్యాఖ్యానానికే "భగవద్విషయం" అని పేరు. పరమోత్కృష్టమైన ఈ గ్రంథం శ్రవణం చేయడం వలన కలిగే దివ్యానుభూతి మాటలకందనిది! అనుభవించే వారికి మాత్రమే అవగతమయ్యే ఈ గొప్ప భాగ్యం ఆ శ్రీ శ్రియఃపతుల నిర్హేతుక కృపావిశేషంగా మనకు లభించింది.

ఆళ్వారాచార్యుల మఙ్గళాశాసనములతో, పెరుమాళ్ళు, తాయార్లు యొక్క కృప కారణంగా, అస్మదాచార్యులైనటువంటి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి దివ్య మఙ్గళాశాసనాలతో, అలాగే అడియేన్ కి గ్రంథాలు అనుగ్రహించినటువంటి ఉపకారక ఆచార్యులైన శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామివారి దివ్య ఆజ్ఞతో, మరీ ముఖ్యంగా మీ అందరి సహకారంతో, మనమందరం గత 3 సంవత్సరాల కాలంగా చక్కగా



భగవద్విషయ కాలక్షేపంలో అన్వయించుకుంటూ రావడం జరుగుతున్నది.

నాలాయిర దివ్యప్రబంధాలను సంతపాఠంతో పాటు వ్యాఖ్యాన సహితంగా అర్థానుసంధానం చేయాలనే సత్సంకల్పంతో ది.26-03-2020న కేవలం 20మందితో ప్రారంభమైన మన యతిరాజనాథవల్లి గోష్ఠి నేడు 21,000 మంది భాగవతులతో పెరియగోష్ఠిగా మారింది. అలాగే ది.22-02-2021 నుండి ఆరంభమై ది.15-03-2024 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3.30గంటలకు అంతర్జాల నేపథ్యంలో జరిగే ఈ భగవద్విషయ కాలక్షేపంలో అంతర్జాతీయంగా అనగా వివిధ దేశాలనుండి సుమారు 3000మంది భాగవతులు అన్వయించి భగవద్విషయ వైభవాన్ని శ్రవణం చేయడం నిజంగా భగవంతుని దివ్యానుగ్రహమే!

ఇప్పుడు వెయ్యి పాశురాల తిరువాయ్మొళ్లి దివ్యప్రబంధం యొక్క వ్యాఖ్యానమైన ఈ భగవద్విషయ శ్రవణం ముగింపు దశకు చేరుకుంది. ఆళ్వారాచార్యుల అనుగ్రహంతో, పెద్దల మఙ్గళాశాసనాలతో ఈ పదవ పత్తు కూడా మనం పూర్తి చేసుకోబోతూ, ఫలప్రాప్తి దిశగా అడుగులు వేస్తున్నాము అనగా మూడు సంవత్సరాల మన సుదీర్ఘమైన భగవద్విషయ ప్రయాణపు ఆఖరి మజిలీకి చేరుకుంటున్నాము. "అన్ఱునాన్ పిఱన్దిలేన్, పిఱన్దపిన్ మఱన్దిలేన్" అన్నవిధంగా ఈ స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాన్ని మనమందరం ఒక తపస్సుగా తదేక దీక్షతో కొనసాగిస్తూ ఆఖరి మజిలీ అయిన సమాపనోత్సవ దిశగా సాగుతున్నాము. ఏ విధంగా అయితే తిరువిరుత్తం నుండి మొదలుకుని తిరువాయ్మొళ్లి వరకు ఉన్న ఆళ్వార్ల ఎదురుచూపు, నిరీక్షణ "మునియే" అనే ఆఖరి దశకంతో ముగిసిందో... అలాగే మన అందరి కల అయిన భగవద్విషయ సమాపనోత్సవ కార్యక్రమంలో అన్వయించాలి అనే కోరిక కూడా సాకారమవ్వబోతుంది.

గతంలో ఏ విధంగా అయితే "భగవద్విషయ లఘు సమాపనోత్సవము"ను 450 మంది భాగవతులతో కూడి మనమంతా విజయవాడ లోని పెనుమాక వైష్ణవ మహా దివ్యక్షేత్రంలో అద్భుతంగా చేసుకోగలిగామో, అంతకంటే కూడా గొప్పగా ప్రపన్న జన కూటస్థులైన స్వామి నమ్మాళ్వార్ల కృపతో మనం భగవద్విషయ "పెద్ద శాత్తుముఱై"ని చక్కగా పెద్దల సమక్షంలో అంగరంగ వైభవంగా జరుపుకునే పర్వదినం వచ్చేసింది.

ప్రతిష్ఠాత్మకమైన ఈ "భగవద్విషయ సమాపన మహోత్సవము"ను శ్రీ అష్టాక్షరీ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ది.28-03-2024 గురువారం నాడు విజయవాడలో జరుపుటకు పెరియపెరుమాళ్ నిర్ణయమైనది.

సమాపనోత్సవాన్ని పెద్దల, ఆచార్యుల సమక్షంలో మనం మరువలేని మరుపురాని పర్వదినంగా మలచుకోవాలంటే దానికి మీ అందరి సహకారం, కైంకర్యం ప్రత్యక్షంగాను (కార్యకర్తలుగా), పరోక్షంగాను (ద్రవ్యరూపంలోను) అత్యంత ఆవశ్యకం. కావున మీరందరూ "నేను సైతం..." అన్నవిధంగా మీ సహాయ సహకారాలను అందించి "కూడి ఇరున్దు కుళిర్న్దు" అని గోదమ్మ అనుగ్రహించిన విధంగా మన అందరి పండుగ అయిన ఈ శాత్తుముఱైని కలకాలం నిలచిపోయేలా కలిసి చేసుకుందాము. కావున ఈ బృహత్కార్యక్రమంలో అన్వయించడానికి మీకందరికీ ఇదే హృదయపూర్వక ఆహ్వానము. అందరూ తప్పకుండా వచ్చి ఈ సమాపనోత్సవంలో అన్వయించి, ఆచార్యుల అమూల్యమైన మఙ్గళాశాసనాలను పొందగలరు.

భగవద్విషయం పదిపత్తులలో ప్రతి పత్తు పూర్తి చేసుకున్న తర్వాత ఆ పత్తులో మనం సేవించుకున్నటువంటి ముఖ్యమైన విశేషాలను "ప్రశ్నలు - జవాబులు"గా కూర్చి, పాశురములను, తాత్పర్యములను ఒక పుస్తక రూపంలో మీకందించడం జరుగుతూ ఉంది. ఈసారి కూడా ఈ పదవ పత్తు శ్రీకోశ ముద్రణ జరుగుతోంది. అడియేన్ కి భగవద్విషయ కాలక్షేపాన్ని అనుగ్రహించినటువంటి అస్మదాచార్యులు శ్రీ అష్టాక్షరీ జీయర్ స్వామి వారు ఎంత బిజీ షెడ్యూల్ లో ఉన్నప్పటికినీ, దాసురాలి ప్రార్థనను మన్నించి ఎప్పటికప్పుడు మన గోష్ఠికి వారి దివ్యమైన మఙ్గళాశాసనాలు అనుగ్రహిస్తున్నారు. ఈసారి కూడా ఈ పదవ పత్తులో ఉన్నటువంటి, ముఖ్యమైన విశేషాల సమాహారంగా వారి యొక్క అమూల్యమైన మఙ్గళాశాసనాలు మనకు అనుగ్రహించడం, మన గోష్ఠి చేసుకున్న అదృష్టంగా భావిస్తూ వారి యొక్క దివ్య శ్రీచరణారవిందములకు "యతిరాజనాథవల్లి గోష్ఠి" వారందరి తరపున ధన్యవాద నమస్సుమాంజలులు మనస్ఫూర్తిగా, సవినయంగా సమర్పించుకుంటూ...

ఇదే విధంగా మీ అందరి సహకారము, కుటుంబ సభ్యుల సహకారము, సదా ఉండాలని, పెరుమాళ్ళు తాయార్లు ఆళ్వారాచార్యుల మఙ్గళాశాసనాలు ఎప్పుడూ ఇలాగే ఉంటూ, మనం ఇలాగే భగవద్విషయం పూర్తి చేసుకోవడమే కాక, మరిన్ని సంప్రదాయ విశేషాలు, మన పూర్వాచార్యులు అనుగ్రహించినటువంటి వాఙ్మయాన్ని, పెద్దల శ్రీసూక్తులను అడియేన్ ఎప్పటిలాగానే ఆచార్య శ్రీహస్త పరికరంగా గుణానుభవరూపేణా పంచుకునేవిధంగా మన "యతిరాజనాథవల్లి గోష్ఠి"ని ఆ యతిరాజుల వారు తమ పరిపూర్ణ అనుగ్రహాన్ని చూపిస్తూ నడిపించాలని మనసారా ప్రార్థన చేస్తూ....అడియేన్ కి తోడ్పాటునిచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాద నమస్సుమాంజలులు హృదయ పూర్వకంగా విజ్ఞాపన చేసుకుంటూ...

ఈ "భగవద్విషయము - 10 వ పత్తు" కోశములో ఏమైనా దోషములు ఉన్న యెడల పెద్దలు మన్నించాలని ప్రార్ధిస్తూ, ఈ అతృప్తామృత పాశురములను అర్ధసహితంగా గ్రహించి, నిండుమనసుతో, భక్తితో, ఆర్ద్రతతో పెరుమాళ్ళ దివ్య శ్రీచరణ సన్నిధిలో నిత్యము విజ్ఞాపన చేయాలని సవినయంగా ప్రార్ధిస్తూ.....

సర్వాపరాధాన్ క్షమామ్ ప్రార్ధయామి🙏

అడియేన్ రామానుజదాసి.

(పసుమర్తి పద్మజ కుమారి)

సర్వం శ్రీ కృష్ణ దివ్య శ్రీ చరణారవిందార్పణమస్తు🙏

*1. తాళ తామరై । తడం అణి వయల్ తిరుమోగూర్ ।
నాళుమేవి నన్గు అమరందు నిన్రు । అశుర రైత్త గర్కుం ॥
తోళు నాన్గుడై । చ్చురి కుజ*ళ్ కమల క్కణ్ కనివాయ్ ।
కాళమేగత్తై అన్రి । మర్ట్రొన్రిలం కదియే ॥ (2) 3891
2. ఇలం కతి మర్ట్రొన్రు । ఎమ్మైక్కుం ఈన్ తణ్ తుజా*యిన్ ।
అలం గలం కణ్ణి । ఆయిరం పేరుడై అమ్మాన్ ॥
నలంగొళ్ నాన్మ రై వాణర్ గళ్ వాజ్* । తిరుమోగూర్ ।
నలం కజ*ల్ అవనడి నిజ*ల్ । తడ మన్రి యామే ॥
3. అన్రియాం ఒరు పుగలిడ మిలం । ఎన్రెన్రు అలర్ట్రి ।
నిన్రు నాన్ ముగన్ అరనొడు । దేవర్ గళ్ నాడ ॥
వెన్రు ఇమ్మూ ఉలగళిత్తు । ఉజ*ల్ వాన్ తిరుమోగూర్ ।
నన్రు నాం ఇని నణుగు దుం । నమ దిడర్ కెడవే ॥
4. ఇడర్ కెడ ఎమ్మై పోందళి యాయ్ । ఎన్రెన్రేత్తి ।
శుడర్ కొళ్ శోదియై । దేవరుం మునివరుం తొడర ॥
పడర్ కొళ్ పాంబణై పళ్ళి కొళ్వాన్ । తిరుమోగూర్ ।
ఇడర్ కెడ అడి పరవుదుం తొండీర్ వమ్మినే ॥
5. తొండీర్ వమ్మిన్ । నం శుడరొళి ఒరు తని ముదల్వాన్ ।
అండం మూ ఉలగ ళంద వన్ । అణి తిరుమోగూర్ ॥
ఎణ్ దిశైయు మీన్ కరుంబొడు । పెరుం శెన్నెల్ విళైయ ।
కొండ కోయిలై వలం శెయిదు । ఇంగాడు దుం కూత్తే ॥
6. కూత్తన్ కోవలన్ । కుదర్టు వల్ అశురర్ గళ్ కూర్ట్రం ।
ఏత్తుం నంగట్కుం । అమరర్కుం మునివర్కుం ఇంబన్ ॥
వాయిత్త తణ్ పణైవళ వయల్ శూజ్* । తిరుమోగూర్ --
ఆత్తన్ । తామరై అడి అన్రి । మర్ట్రిలం అరణే ॥
7. మర్ట్రిల మరణ్ । వాన్ పెరుం పాజ్* తనిముదలా ।
శుర్టు నీర్ పడైత్తు అదన్ వజి* త్తొల్ ముని ముదలా ॥
ముర్ట్రుం దేవరొడు । ఉలగు శెయ్ వాన్ తిరుమోగూర్ ।
శుర్ట్రినాం వలం శెయ్య । నం తుయర్ కెడుం కడిదే ॥
8. తుయర్ కెడుం కడిదు అడైందు వందు । అడియవర్ తొజు*మిన్ ।
ఉయర్ కొళ్ శోలై । ఒణ్ తడమణి ఒళి తిరు మోగూర్ ॥
పెయర్ గళాయిర ముడైయ । వల్ల రక్కర్ పుక్కజుం*ద ।
దయరతన్ పెర్ట్ర । మరదగ మణి తడత్తి నైయే ॥
9. మణిత్తు అడత్తు అడి మలర్ । కణ్ గళ్ పవళ చ్చెవ్వాయ్ ।
అణిక్కొళ్ నాల్ తడం తోళ్ దైవం । అశురరై ఎన్రుం ॥
తుణిక్కుం వల్లరట్టన్ । ఉరై పొజి*ల్ తిరుమోగూర్ ।
నణిత్తు నమ్ము డై నల్ అరణ్ । నాం అడైంద నమే ॥

10. నామడైంద నల్ అరణ్ । నమక్కెన్రు నల్ అమరర్ ।
తీమై శెయ్యుం వల్ అశురరై । అంజిశెన్రు అడైందాల్ ॥
కామరూపం కొండు । ఎజుం* దళిప్పాన్ తిరు మోగూర్ ।
నామమే నవిన్రు ఎణ్ణుమిన్ । ఏత్తుమిన్ నమర్ గాళ్ ॥

*11. ఏత్తుమి నమర్ గాళ్ । ఎన్రు తాన్ కుడమాడు--
కూత్తనై । క్కురుగూర్ చడగోపన్ । కుర్రేవల్ గళ్ ॥
వాయ్ త్త ఆయిరత్తు ళివై । వణ్ తిరుమోగూర్కు ।
ఈత్త పత్తివై ఏత్త వల్లార్కు । ఇడర్ కెడుమే ॥ (2) 3901

# తి.మొ.(10-1) తాళతామరై పాశురాలు

# తి.మొ.(10-1) అవతారిక, తి.మొ.(10-1-1), తి.మొ.(10-1-2)


## ప్రశ్నలు & జవాబులు

1. పరమపదానికి మనల్ని చేర్చువారెవరు?
జ. మనల్ని పరమపదమునకు చేర్చువారు 46వ దివ్యదేశమైన తిరుమోగూర్ (మోహనపురము) నందు వేంచేసి యున్న శ్రీకాలమేఘప్పెరుమాళ్.

2. ఈ తాళతామరై తి.మొ.లో ఆళ్వార్లు ఏ క్షేత్ర పెరుమాళ్ళకి మఙ్గళాశాసనం చేస్తున్నారు?
జ. ఈ తాళతామరై తి.మొ.లో ఆళ్వార్లు 46 వ దివ్యదేశమైన తిరుమోగూర్ (మోహనపురము) క్షేత్రమునందు వేంచేసి యున్న తిరుమోగూర్ వల్లీ నాచ్చియార్ (మోహనవల్లీ నాచ్చియార్) సమేత శ్రీకాలమేఘప్పెరుమాళ్ కు మఙ్గళాశాసనం చేస్తున్నారు.

3. మనల్ని కన్న తల్లిదండ్రులే వదిలేసినా, ______ మాత్రము అందరికీ, ఎప్పటికీ రక్షకుడుగా నిలుస్తాడు.
జ. మనల్ని కన్న తల్లిదండ్రులే వదిలేసినా, మనకు సకల విధ బంధువైన "శ్రియఃపతి" మాత్రము అందరికీ, ఎప్పటికీ రక్షకుడుగా నిలుస్తాడు.

4. "నలమ్ కఴల్" అంటే ఏమిటి? ఎందుకు అలా సంభోదించారు?
జ. "నలమ్ కఴల్ " అంటే "మంచి పాదములు" అని అర్ధము. పురుషకార రూపిణియైన శ్రీమహాలక్ష్మీ అమ్మ వారు విడచిపెట్టినను, సాక్షాత్తూ ఆ శ్రియఃపతియే విడచిపెట్టినను ఆశ్రయించిన వారిని ఆ శ్రియఃపతి శ్రీపాదపద్మములు మాత్రము విడచిపెట్టవు. అందువలననే ఆళ్వార్లు శ్రీమన్నారాయణుని శ్రీపాదపద్మములను "నలమ్ కఴల్" అని సంభోదించారు.




# తి.మొ.(10-1-3), తి.మొ.(10-1-4), తి.మొ.(10-1-5)

## ప్రశ్నలు & జవాబులు

**5.** స్వామిని ఎలా ఆశ్రయించాలి? ఆళ్వార్లు ఏ పాశురపదం ద్వారా చెప్తున్నారు?
**జ.** చేతనులు అనన్య ప్రయోజనములై స్వామిని ఆశ్రయించాలి. ఈ విషయాన్ని ఆళ్వార్లు "నన్టు నామిని నణుగుదుమ్" అనే పాశురపదము ద్వారా చెప్తున్నారు.

**6.** ప్రదక్షిణ ఎందుకు చెయ్యాలి? ఎలా చెయ్యాలి? ఆళ్వార్లు ఏఏ పాశురాలలో చెప్పారు?
**జ.** జగద్రక్షకుడైన పరమాత్మ చేతనుల ననుగ్రహించుటకై ఇక్కడ తిరుమోగూర్ లో వేంచేసి యున్నాడు. అందువలన ఆ పరమాత్మ వెలసిన ఆలయము చుట్టూ కృతజ్ఞతతో సుగంధ ద్రవ్యములు కలిపిన జలములను జల్లుతూ, ఆనందముతో నాట్యమాడుతూ ప్రదక్షిణ చెయ్యాలి. ఇలా ప్రదక్షిణలు చెయ్యమని ఆళ్వార్లు భగవద్విషయములో తి.మొ. (7-10) ఇన్బమ్ పయక్కలో 2వ పాశురమైన "ఆకుళ్లోల్ ఐయమ్ ఒన్టు ఇన్టి I" లో మరియు తి.మొ.(10-1) తాళతామరైలో, 5వ పాశురమైన "తొణ్డీర్ నమ్మిన్ I" లో చెప్పారు.



## [తి.మొ.(10-1-3), తి.మొ.(10-1-4), తి.మొ.(10-1-5)]


### ప్రశ్నలు & జవాబులు

7. "శుడర్కొళ్ శోది" అంటూ పరమాత్మ మరింతగా ప్రకాశిస్తున్నాడని ఆళ్వార్లు ఎందుకు అన్నారు ?

జ. ప్రయోజనాంతరములతోనైనను తన బిడ్డలు తన వద్దకు చేరుకున్నారనే ఆనందముతో పరమాత్మ ప్రకాశిస్తున్నాడని ఆళ్వార్లు "శుడర్కొళ్ శోది" అంటూ పరమాత్మ మరింతగా ప్రకాశిస్తున్నాడని అన్నారు.

8. "అణి తిరుమోగూర్" అంటే ఏమిటి ?

జ. "అణి తిరుమోగూర్" అంటే "అందమైన తిరుమోగూర్" అని అర్థము. ఆశ్రితులను అనుగ్రహించుటకు అనుకూలముగా ఆ పరమాత్మ వేంచేసి ఉన్నాడని, అందువలననే ఆ తిరుమోగూర్ దివ్య దేశము సమృద్ధిగా ఉందని ఆళ్వార్లు "అణి తిరుమోగూర్" అని అన్నారు.



## తి.మొ.(10-1-6), తి.మొ.(10-1-7), తి.మొ.(10-1-8)

**ప్రశ్నలు & జవాబులు**

**9.** మన దుఃఖాలన్నీ వెంటనే పోవాలంటే ఏమి చెయ్యాలి?

**జ.** మన దుఃఖాలన్నీ వెంటనే పోవాలంటే మనము తిరుమోగూర్ దివ్య దేశమున వేంచేసి యున్న శ్రీకాలమేఘప్పెరుమాళ్ ను ఆశ్రయించి ప్రదక్షిణ చెయ్యాలి.

**10.** "తుయర్" అనుట ద్వారా ఆళ్వార్లు ఏ దుఃఖాన్ని గురించి చెప్పారు?

**జ.** "తుయర్" అనుట ద్వారా ఆళ్వార్లు మరణసమయమున కలుగు దుఃఖము గురించి చెప్పారు.

**11.** తిరుమోగూరు దివ్యక్షేత్రానికున్న మరొక తిరునామమేమిటి? క్షేత్ర పెరుమాళ్ళ, తాయార్ల తిరునామాలు వ్రాయండి.

**జ.** తిరుమోగూరు దివ్యక్షేత్రానికున్న మరొక తిరునామము "మోహనపురము". మూలవరుల తిరునామము శ్రీకాలమేఘప్పెరుమాళ్, ఉత్సవ ప్పెరుమాళ్ తిరునామము తిరుమోగూర్ అప్పన్ మరియు తాయార్ల తిరునామము తిరుమోగూర్ వల్లీ నాచ్చియార్ (మోహనవల్లీ నాచ్చియార్).



# తి.మొ.(10-1-6), తి.మొ.(10-1-7), తి.మొ.(10-1-8)

## ప్రశ్నలు & జవాబులు

**12.** శ్రీరామచంద్రమూర్తి జటాయువుకు మోక్షాన్ని ఎలా ఇచ్చారు?
**జ.** శ్రీరామచంద్రమూర్తి తన సత్యవ్రతఫలాన్ని ధారబోసి జటాయువుకు మోక్షాన్నిచ్చాడు.

**13.** "పెరుమ్ పాఴ్..." ఇత్యాది పాశురపదాల ద్వారా పరమాత్మ ఏమేమి సృజించాడో వ్రాయండి?
**జ.** "పెరుమ్ పాఴ్..." ఇత్యాది పాశురపదముల ద్వారా పరమాత్మ మూల ప్రకృతి, జలములు, చతుర్ముఖబ్రహ్మ, సకల దేవతాగణములు మరియు సమస్త లోకములను సృజించాడని ఆళ్వార్లు అనుగ్రహించారు.

**14.** రామకృష్ణులే కాలమేఘ పెరుమాళ్ అని ఎలా అన్వయించవచ్చు?
**జ.** శ్రీరామచంద్రుడు జటాయువునకు - శ్రీకృష్ణుడు ఘంటాకర్ణునకు మోక్షము నొసగుటవలన రామకృష్ణులే కాలమేఘ పెరుమాళ్ అని అన్వయించ వచ్చును.




**తి.మొ.(10-1) తాళతామరై పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=pWO65OXcpyU&list=PLaXO6I4dXRbmoDobRdOxa-c9MHt1NK9vs&index=6
**తి.మొ.(10-1) తాళతామరై పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbmoDobRdOxa-c9MHt1NK9vs

# తి.మొ.(10-1-9), తి.మొ.(10-1-10), తి.మొ.(10-1-11)

## ప్రశ్నలు & జవాబులు

**15.** ఎప్పుడొస్తుందో తెలియని, ఎవరూ తప్పించలేని మరణమంటే అందరికీ ఉండే భయం తొలగాలంటే ఎలా?

**జ.** ఎప్పుడొస్తుందో తెలియని, ఎవరూ తప్పించలేని మరణమంటే అందరికీ ఉండే భయం తొలగాలంటే "తాళ తామరై" పాశుర అనుసంధానము చెయ్యాలి.

**16.** "నల్లమరర్" అంటే ఏమిటి ? ఆళ్వార్లు ఎందుకు ఇలా సంభోదించారు?

**జ.** "నల్లమరర్" అంటే మంచి దేవతలు అని అర్థము. దేవతలు ఆపదలలో తమను రక్షించేది కేవలము ఆ కాలమేఘ పెరుమాళ్ళే అని గ్రహించి, ఆ స్వామిని ఆశ్రయించిన వారు కావున ఆళ్వార్లు దేవతలను "నల్లమరర్" అని సంభోదించారు.

**17.** "నమర్గళ్" అంటే ఏమిటి?

**జ.** "నమర్గళ్" అంటే బంధువులారా ! అని అర్థము. ఆళ్వార్లు ప్రపన్న జనకోటిని తమ బంధువులుగా భావించి "నమర్గళ్" అని సంభోదించారు.

**18.** కాలమేఘ పెరుమాళ్ళ సౌందర్యాన్ని వర్ణించే క్రమంలో ఆళ్వార్లు ఎందుకని స్వామి భుజములకు మాత్రము ఏ ఉపమానం చెప్పలేదు?

**జ.** ఆళ్వార్లు కాలమేఘపెరుమాళ్ళ భుజములకు విశాలమైనవి, అందమైనవి అనే విశేషణములనైతే చెప్పారు కాని స్వామి భుజములు వాటికవే గొప్ప అలంకారములు, వాటికి వేరే ఉపమానములే లేవు. అందువలన స్వామి సౌందర్యాన్ని వర్ణించే క్రమములో ఆళ్వార్లు స్వామి భుజములకు మాత్రము ఏ ఉపమానమును చెప్పలేదు.



*1. కెడు మిడరాయ వెల్లాం । కేశవా ఎన్న । నాళుం
కొడువినై శెయ్యుం । కూర్ట్రిన్ తమర్ గళుం కురుగ కిల్లార్ ॥
విడముడై అరవిల్ పళ్లి । విరుంబి నాన్ శురుంబ లర్ట్రిం ।
తడ ముడై వయల్ । అనంతపుర నగర్ పుగుదు మిన్రే ॥ (2) 3902

2. ఇన్రు పోయ్ పుగుది రాగిల్ । ఎజు* మైయుం ఏదం శారా ।
కున్రునేర్ మాడ మాడే । కురుందు శేర్ శెరుంది పున్నై ॥
మన్ర లర్ పొజి*ల్ । అనంత పుర నగర్ మాయన్నామం ।
ఒన్రుం ఓరాయిరమాం ఉళ్ళు వార్కు ఉంబరూరే ॥

3. ఊరుం పుళ్ కొడియుం అహ్ దే । ఉలగెల్లాం ఉండు ఉమిజం*దాన్ ।
శేరుం తణ్ అనంత పురం । శిక్కెన ప్పుగుది రాగిల్ ॥
తీరుం నోయ్ వినైగళ్ ఎల్లాం । తిణ్ణ నామరియ చ్చొన్నోం ।
పేరుమోర్ ఆయిరత్తుళ్ । ఒన్రు నీర్ పేశుమినే ॥

4. పేశుమిన్ కూశమిన్రి । ప్పెరియ నీర్ వేలై శూజం*దు ।
వాశమే కమజుం* శోలై । వయలణి అనంతపురం ॥
నేశం శెయి దురై గిన్రానై । నెరిమై యాల్ మలర్ గళ్ తూవి ।
పూశనై శెయి గిన్రార్ గళ్ । పుణ్ణియం శెయిద వారే ॥

5. పుణ్ణియం శెయిదు । నల్ల పునలొడు మలర్ గళ్ తూవి ।
ఎణ్ణుమిన్ ఎందై నామం । ఇప్పిరప్పు అరుక్కుం అప్పాల్ ॥
తిణ్ణ నా మరియ చ్చొన్నోం । శెరి పొజి* లనంత పురత్తు ।
అణ్ణలార్ కమల పాదం । అణుగు వార్ అమర రావార్ ॥

6. అమర రాయ్ తిరిగిన్రార్ గట్కు । ఆది శేర్ అనంత పురత్తు ।
అమరర్ కోన్ అర్చిక్కిన్రు । అంగు అగప్పణి శెయ్ వర్ విణ్ణోర్ ॥
నమర్ గళో శొల్ల క్కేణ్మిన్ । నాముం పోయ్ నణుగ వేండుం ।
కుమర నార్ తాతై తున్బం తుడైత్త । గోవిందనారే ॥

7. తుడైత్త గోవింద నారే । ఉలగు ఉయిర్ తేవు మర్ట్రుం ।
పడైత్త ఎం పరమ మూర్తి । పాంబణై పళ్లి కొండాన్ ॥
మడైత్తలై వాళై పాయుం । వయలణి అనంత పురం ।
కడైత్తలై శీయక్క ప్పెర్ట్రాల్ । కడువినై కళైయలామే ॥

8. కడువినై కళైయ లాగుం । కామనై ప్పయంద కాళై ।
ఇడవగై కొండ దెన్బర్ । ఎజి*లణి అనంతపురం ॥
పడముడై అరవిల్ పళ్లి । పయిందవన్ పాదం కాణ ।
నడమినో నమర్ గళ్ ఉళ్ళీర్ । నాం ఉమక్కు అరియ చ్చొన్నోం ॥

9. నా ముమక్కు అరియ చ్చొన్న । నాళ్ గళుం నణియ వాన ।
శేమ నంగు ఉడైత్తు క్కండీర్ । శెరి పొజి* లనంత పురం ॥
దూప నల్ విరై మలర్ గళ్ । తువళర ఆయిందు కొండు ।
వామనన్ అడిక్కు ఎన్రేత్త । మాయం దరుం వినైగళ్ తామే ॥

10. మాయందరుం వినైగళ్ తామే । మాదవా ఎన్న నాళుం ।
ఏయింద పొన్ మదిళ్ । అనంత పుర నగర్ ఎందై క్కెన్రు ॥
శాందొడు విళక్కం దూపం । తామరై మలర్ గళ్ నల్ల ।
ఆయిందు కొండు ఏత్త వల్లార్ । అందమిల్ పుగజి*నారే ॥

*11. అందమిల్ పుగజ్* । అనంత పుర నగరాది తన్నై ।
కొందలర్ పొజి*ల్ । కురుగూర్ మారన్ శొల్లాయి రత్తుళ్ ॥
ఐంది నోడైందుం వల్లార్ । అణైవర్ పోయ్ అమ రులగిల్ ।
పైందొడి మడందైయర్ తం । వేయ్ మరు తోళిణై యే ॥ (2) 3912

# తి.మొ.(10-2) కెడుమిడర్ పాశురాలు

# తి.మొ.(10-2) అవతారిక, తి.మొ.(10-2-1)

## ప్రశ్నలు & జవాబులు

**19.** ఆళ్వార్లు ఎందుకు అన్ని దివ్యదేశాలను కీర్తించారు?

**జ.** మరల భువిపై అవతరించ వలసిన అవసరము లేనటువంటి పరమ పదమునకు పరమాత్మ తమను తీసుకొని వెళ్తానని మాట ఇవ్వడము వలన, ఆళ్వార్లు మళ్లీ పరమాత్మ తనకు తానుగా ప్రీతితో వేంచేసి యున్న దివ్యదేశముల ను కీర్తించే అవకాశము లభించినదని అన్ని దివ్య దేశములను కీర్తించారు.

**20.** ఎందుకు తిరువనన్తపురం దివ్యదేశము ప్రాప్యమైనది అంటున్నారు ఆళ్వార్లు?

**జ.** తిరువనన్తపుర దివ్యదేశము ప్రాప్యమైనదని ఆళ్వార్లు చెప్పుటకు ముఖ్య కారణములు నాలుగు. అవి: ౦౧: పెరుమాళ్లు ప్రీతితో వచ్చి వేంచేసి యున్న దివ్య దేశము, ౦౨: నిరతిశయమైన భోగ్యభూతప్రదేశము, ౦౩: సంసారమనే దురితమును చేతనుల దరికి చేర నివ్వదు, ౦౪ : సాక్షాత్తు నిత్యసూరులే దిగి వచ్చి నిరంతరము స్వామి కైంకర్యము చేసుకుంటారు.



# తి.మొ.(10-2) అవతారిక, తి.మొ.(10-2-1)
## ప్రశ్నలు & జవాబులు

**21.** "కేశవా" అంటే ఏమవుతుంది ?
**జ.** "కేశవా" అంటే "సమస్త పాపములు నశించిపోతాయి".

**22.** భయంకరమైన యమకింకరులు కూడా ______ దగ్గరకు రాలేరు.
**జ.** భయంకరమైన యమకింకరులు కూడా "అనంతపద్మనాభస్వామి భక్తుల" దగ్గరకు రాలేరు.

**23.** తిరువనన్తపురం ఎప్పుడు వెళ్ళాలి ?
**జ.** తిరువనన్తపురము దర్శించుకోవలెనని అనిపించిన వెంటనే ఆలస్యం చెయ్యకుండా వెళ్ళాలి.



# తి.మొ.(10-2-2), తి.మొ.(10-2-3), తి.మొ.(10-2-4)

## ప్రశ్నలు & జవాబులు

**24.** కోరికలన్నీ తీరిన ఆ స్వామి మన కోరికలన్నీ తీర్చడానికి కారణమేమిటి? (లేదా) ఏ కోరికా లేని స్వామికున్న ఆ కోరికేంటి?

**జ.** మనమందరము ఆ స్వామినే కోరుకోవాలనే కోరికతో కోరికలన్నీ తీరిన ఆ స్వామి మన కోరికలన్నీ తీర్చుతాడు.

**25.** పరమపదంలోని వారు ______ వంటి వారైతే తిరువనంతపురంలోని కైంకర్యపరులు ______ వంటివారు.

**జ.** పరమపదంలోని వారు భరతాళ్వాన్ వంటి వారైతే తిరువనంతపురములోని కైంకర్యపరులు లక్ష్మణ స్వామి వంటివారు.

**26.** స్వామి ______ తెచ్చిన తమలపాకులు, వక్కల యొక్క భోగ్యత్వం చూసి స్వామి ______ అవి నీటితో కాక పరమాత్మ కటాక్ష వీక్షణాలతో పండాయి అన్నారు.

**జ.** స్వామి "ఆచ్చాన్ తిరువాలినాడు దాసర్" తెచ్చిన తమలపాకులు, వక్కల యొక్క భోగ్యత్వం చూసి స్వామి "పరాశరభట్టర్" వారు అవి నీటితో కాక పరమాత్మ కటాక్షవీక్షణాలతో పండాయి అన్నారు.



## తి.మొ.(10-2-2), తి.మొ.(10-2-3), తి.మొ.(10-2-4)

### ప్రశ్నలు & జవాబులు

**27.** దేవాలయ సౌందర్యాన్ని చూస్తూ మైమరచి ప్రదక్షిణ పూర్తి చేయలేకపోయిన వారెవరు?

**జ.** దేవాలయ సౌందర్యాన్ని చూస్తూ మైమరచి స్వామి పరాశరభట్టర్ వారు మరియు పిళ్ళై తిరునఱైయూరరయర్ ప్రదక్షిణ పూర్తి చేయలేకపోయారు.

**28.** తిరువనన్తపురంలోని వృక్షాలు ______ కంటే గొప్ప అన్నారు అళ్వార్లు.

**జ.** తిరువనన్తపురంలోని వృక్షాలు నిత్యసూరుల కంటే గొప్ప అన్నారు అళ్వార్లు.

**29.** "తిణ్ణమ్ నామ్ అఱియచ్చొన్నోమ్" అంటే ఏమిటి ?

**జ.** "తిణ్ణమ్ నామ్ అఱియచ్చొన్నోమ్" అంటే "దృఢమైన మాటను చెబుతున్నాను" అని అర్థము. ఈ సంసారములో తాము తిరిగి తిరిగి అలసి సొలసి, ఈ సంసారమెంత క్రౌర్యమైనదో గ్రహించి చివరకు ఒడ్డు చేరినట్లు భావిస్తున్న ఆళ్వార్లు, అదే సంసారములో పడి కొట్టు మిట్టాడుతున్న చేతనులకు నమ్మకము కుదిరే విధముగా స్వామికున్న సహస్ర నామములలో ఏ ఒక్క నామమునైనను మనసారా పలికితే చాలును, వారి సమస్త దుఃఖములు - పాపములు నశించి పోతాయని గట్టి మాటగ అనుభవజ్ఞుడనైన నేను చెబుతున్నాను విశ్వసించండి అంటూ ఆళ్వార్లు "తిణ్ణమ్ నామ్ అఱియచ్చొన్నోమ్" అంటున్నారు.



# తి.మొ.(10-2-5), తి.మొ.(10-2-6), తి.మొ.(10-2-7), తి.మొ.(10-2-8)


## ప్రశ్నలు & జవాబులు

**30.** మన దుఃఖాలు పోవాలంటే ఏమి చెయ్యాలి?
**జ.** మన దుఃఖాలు పోవాలంటే భగవన్నామ స్మరణ చెయ్యాలి.

**31.** పుణ్యం అంటే ఏమిటి?
**జ.** పుణ్యం అంటే పరమాత్మకు ఇష్టమైన కార్యము అని చెప్ప వచ్చును. భగవంతుని పట్ల భక్తి ప్రపత్తులు కలిగి ఉండడమే పుణ్యము. తదితరమైనది పాపము.

**32.** కృష్ణుడే సృష్టి చేసాడా?
**జ.** ఔను, కృష్ణుడే సృష్టి చేసాడు. మహాభారతం కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. ప్రళయకాలమున సమస్త ప్రాణికోటిని తన కుక్షిలో నిక్షిప్తం చేసుకొని వటపత్రశాయిగా విరాజిల్లే శ్రీకృష్ణ పరమాత్మయే మరల ప్రళయానంతరం సృష్టి చేస్తాడు.

**33.** స్వామి ఆళవందార్లు ఈ తి.మొ.లోని ______ పాశురం విని తిరువనన్తపురం సేవించుటకు వెళ్ళారు.
**జ.** స్వామి ఆళవందార్లు ఈ తి.మొ.లోని " కడువినై కళైయలాగుమ్...." అనే 8వ పాశురం విని తిరువనన్తపురం సేవించుటకు వెళ్ళారు.



# తి.మొ.(10-2-5), తి.మొ.(10-2-6), తి.మొ.(10-2-7), తి.మొ.(10-2-8)

## ప్రశ్నలు & జవాబులు

**34.** ఆళ్వార్ల బంధువులు ఎవరు?
**జ.** ఎవరైతే ఆళ్వార్ల మాట విని తిరువనన్తపురములో వేంచేసి యున్న అనంతపద్మనాభుని అనంత నామములలో కనీసం ఒక్క నామమునైనను ప్రేమగా అనుసంధిస్తారో, ఆ స్వామికి కైంకర్యము చేస్తారో, వారందరును ఆళ్వార్ల బంధువులే.

**35.** పరమాత్మ తిరునామములను అనుసంధించాలంటే నియమాలు అర్హతలు ఏమిటి?
**జ.** పరమాత్మ తిరునామములను అనుసంధించాలంటే ప్రత్యేకమైన నియమములు - అర్హతలు అవసరము లేవు. కేవలం రుచి ఉంటే చాలు.

**36.** నేటి వ్యాఖ్యానం ద్వారా మనం ఏమి అలవర్చుకోవాలి?
**జ.** అసంకల్పిత ప్రతీకారచర్యవలె భగవన్నామ స్మరణను అలవాటు చేసుకొనుట, నిరంతర భగవద్గుణానుసంధానము చేసుకొనుట, దివ్యదేశము లలో కైంకర్యము చేసుకొనవలెనని కోరుకొనుట, నేటి వ్యాఖ్యానం ద్వారా మనం అలవర్చుకోవాలి.

**తి.మొ.(10-2) కెడుమిడర్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=a_LA88aut9E&list=PLaXO6I4dXRbnu1mjOLSt9dDE0or5JfcFw&index=6
**తి.మొ.(10-2) కెడుమిడర్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbnu1mjOLSt9dDE0or5JfcFw



## తి.మొ.(10-2-9), తి.మొ.(10-2-10), తి.మొ.(10-2-11)

### ప్రశ్నలు & జవాబులు

**37.** చెప్పేవారు, వినేవారు లేకపోతే ఆ తలుపు మూసుకుపోతుంది. ఏమిటా తలుపు?
**జ.** చెప్పేవారు, వినేవారు లేకపోతే మనస్సు అనే తలుపు మూసుకు పోతుంది.

**38.** మనలోని జ్ఞానాన్ని ప్రకాశింప చేసేవారు అనే అర్థంలో స్వామి నమ్మాళ్వార్లకు ______ తిరునామముంది.
**జ.** మనలోని జ్ఞానాన్ని ప్రకాశింప చేసేవారు అనే అర్థంలో స్వామి నమ్మాళ్వార్లకు ఉదయ భాస్కరులు తిరునామముంది.

**39.** ఈ "కెడుమిడర్" పాశురములు సేవిస్తే కలుగు ఫలమేమిటి?
**జ.** ఈ "కెడుమిడర్" పాశురములు సేవించువారు పరమ పదమున నిత్యసూరులచే ఆదరింపబడతారు.

**40.** పెరుమాళ్ళకు సమర్పించే పుష్పాలు ఇత్యాది చక్కగా ఎంచి సమర్పించాలని చెప్పే పాశురాలు ఏవి? పాశురపదములు వ్రాయండి.
**జ.** ఆళ్వార్లు పెరుమాళ్ళకు సమర్పించే పుష్పాలు ఇత్యాది చక్కగా ఎంచి సమర్పించాలని 9వ పాశురములో "దూపమ్ నల్ విర్తె మలర్ గళ్ తువళర వాయ్న్ద కొణ్డు" అనే పాశుర పదములలో మరియు 10వ పాశురమైన "శాన్దొడు విళక్కమ్ దూపమ్ తామరై మలర్ గళ్ నల్ ఆయన్ద కొణ్డు" అనే పాశుర పదముల లో ఉపదేశించారు.



*1. వేయ్ మరు తోళినై మెలియు మాలో । మెలివు మెన్ తనిమైయుం యాదుం నోక్కా।
కామరు కుయిల్ గళుం కూవుమాలో । కణ మయిల్ అవై కలం దాలు మాలో ॥
ఆమరు వినవిరై మేయిక్క నీపోక్కు । ఒరుపగల్ ఆయిరం ఊజి*ఆలో।
తామరై కణ్ గళ్ కొండీర్ది ఆలో । తగవిలై తగవిలైయే నీ కణ్ణా॥ (2) 3913
2. తగవిలై తగవిలై యే నీ కణ్ణా । తడ ములై పుణర్ తొరుం పుణర్ చిక్కారా ।
శుగ వెళ్ళం విశుంబిరందు అరువై మూజ్*క శూజం*దు । అదు కనవెన నీంగి ఆంగే ॥
అగ ఉయిర్ అగమగం దోరు ముళ్ పుక్కు । ఆవి ఇన్ పరమల్ల వేట్కై అందో।
మిగ మిగ ఇని ఉన్నై పిరివై యా మాల్ । వీవనిల్ పశునిరై మేయిక్క పోక్కే॥3914
3. వీవ నిన్ పశునిరై మేయిక్క పోక్కు । వెవ్వుయిర్ కొండు ఎన దావి వేమాల్।
యావరుం తుణై ఇల్లై । యాన్ ఇరుందున్ అంజన మేనియై ఆట్టం కాణేన్॥
పోవదొన్రు ఒరుపగల్ నీ అగన్రాల్ । పొరు కయల్ కణ్ణినై నీరుం నిల్లా।
శావ దివ్వాయ్ కులత్తు ఆయిచ్చి యోమాయ్ । పిరంద ఇత్తొజు* త్తైయోం తనిమై తానే॥
4. త్తొజు* త్తైయోం తనిమైయుం తుణై పిరిందార్ తుయరముం । నినై గిలై గోవిందా। నిన్
తొజు* త్తనిల్ పశు క్క ళైయే విరుంబి । తురందు ఎమ్మై ఇట్టవై మేయిక్క పోది ॥
పజు*త్త నల్ అముదినిన్ శార్ఱు వెళ్ళం । పావియేన్ మన మగందోరు ముళ్ పు --
క్కజు*త్త। నిన్ శెం కనివాయిన్ కళ్వ పణి మొజి* । నినై త్తొరుం ఆవివేమాల్॥
5. పణిమొజి* నినై త్తొరుం ఆవివేమాల్ । పగల్ నిరై మేయిక్కియ పోయ కణ్ణా।
పిణి అవిజ* మల్లిగై వాడై తూవ । పెరుమద మాలై యుం వందిన్రు ఆలో ॥
మణి మిగు మార్వినిల్ ముల్లై పోదు । ఎన్ వనములై కమజ్* విత్తుం వా యముదం తందు।
అణిమిగు తామరై కైయై అందో । అడిచ్చి యోం తలై మిశై నీ అణియాయ్ ॥

# తి.మొ.(10-3) వేయ్ మరు పాశురాలు

6. అడిచ్చి యోం తలై మిశై నీ అణియాయ్ । ఆజి* అం కణ్ణా ఉన్ కోలప్పాదం ।
పిడిత్తదు నడు ఉనక్కరివై అరుం పలర్ । అదునిర్క ఎం పెణ్మై ఆర్ఱోం॥
వడి త్తడం కణ్ణినై నీరుం నిల్లా మనముం నిల్లా । ఎమ క్కదు తన్నాలే।
వెడుప్పు నిన్ పశునిరై మేయిక్క ప్పోక్కు । వేం ఎమ దుయిర్ అజ*ల్ మెజి*కి లుక్కే॥ 3918
7. వేం ఎమ దుయిర్ అజ*ల్ మెజి*కిలుక్కు । వెళ్వళై మేగలై కజ*న్రు వీజ*।
తూ మలర్ కణ్ణినై ముత్తం శోర । తుణై ములై పయందు ఎన తోళ్ గళ్ వాడ ॥
మా మణి వణ్ణా ఉన్ శెంగమల వణ్ణ । మెన్ మలర్ అడి నోవ నీపోయ్।
ఆ మగిజుం*దు ఉగందవై మేయిక్కిన్రు ఉన్నొడు అశురర్గళ్ ।
తలై ప్పెయ్యిల్ అవంగొ లాంగే ॥
8. అశురర్ గళ్ తలై ప్పెయ్యిల్ అవంగొ లాంగెన్రు । ఆజు* మెన్నార్ ఉయిరాన్ పిన్ పోగేల్।
కశిగై యుం వైట్ కైయుం ఉళగళందు । కలవియుం నలియుం ఎన్ కై కజి* యేల్ ॥
వశి శెయ్ ఉన్ తామరై క్కణ్ణుం వాయుం । కై గళుం పీదగ ఉడైయుం కాట్టి।
ఒశి శెయ్ నుణ్ ఇడై ఇళ ఆయిచ్చియర్ । నీఉగక్కు నల్లవ రొడు ముజి*త రాయే॥ 3920
9. ఉగక్కు నల్లవరొడు ముజి*తందు। ఉందన్ తిరు ఉళ్ళం ఇడర్ కెడుందోరుం । నాంగళ్
వియక్క ఇన్ బురుదుం ఎం పెణ్ మై ఆర్ఱోం । ఎంబెరుమాన్ పశు మేయిక్క పోగేల్ ॥
మిగప్పల అశురర్ గళ్ వేండు ఉరువం కొండు । నిన్రు ఉజి* తరువర్ కంజనేవ।
అగప్పడిల్ అవరొడు నిన్నొడాంగే । అవత్తంగళ్ విళైయు మెన్ శొల్ కొళందో॥ 3921
10. అవత్తంగళ్ విళైయు మెన్ శొల్ కొళందో । అశురర్ గళ్ వన్ కైయర్ కంజ నేవ ।
తవ త్తవర్ మరుగ నిన్రుజి* తరువర్ । తనిమైయుం పెరిదు ఉనక్కు ఇరామనైయుం ॥
ఉవర్ తలై ఉడన్ తిరిగి లైయుం ఎన్రెన్రు । ఊడుర ఎన్ను డై ఆవి వేమాల్ ।
తివత్తిలుం పశునిరై మేయిప్పు వత్తి । శెం గనివాయ్ ఎంగళ్ ఆయర్ దేవే॥ 3922
*11.శెం గనివాయ్ ఎంగళ్ ఆయర్ దేవు । అ త్తిరువడి తిరువడి మేల్ । పొరునల్
శంగణి తురైవన్ వణ్ తెన్ కురుగూర్ । వణ్ శడగోపన్ శొల్ ఆయిరత్తుళ్ ॥
మంగైయ రాయ్ చియరాయ్ అందమాలై । అవనొడుం పిరివిదర్కు ఇరంగి । తైయల్
అంగవన్ పశునిరై మేయ్ ప్పొజి* ప్పాన్ ఉరైత్తన । ఇవైయుం పత్త వర్ట్రిన్ శార్వే॥ (2) 3923

# తి.మొ.(10-3) అవతారిక, తి.మొ.(10-3-1), తి.మొ.(10-3-2), తి.మొ.(10-3-3)


## ప్రశ్నలు & జవాబులు

**41.** ఒకప్పుడు తండ్రిని కూడా కాదని శ్రీహరినే ధ్యానించిన ప్రహ్లాదుడు తర్వాత ఆ స్వామినే ఎదిరించాడు!! ఎందుకు?

**జ.** ప్రకృతి ప్రభావము వలన ఒకప్పుడు తండ్రిని కూడా కాదని శ్రీహరినే ధ్యానించిన ప్రహ్లాదుడు తర్వాత కాలములో ఆ స్వామినే ఎదిరించాడు.

**42.** "వేయ్ మరు" పాశురాలలో ఆళ్వార్లు ______ అవస్థను పొందారు.

**జ.** "వేయ్ మరు" పాశురములలో ఆళ్వార్లు గోపికావస్థను పొందారు.



# తి.మొ.(10-3) అవతారిక, తి.మొ.(10-3-1), తి.మొ.(10-3-2), తి.మొ.(10-3-3)


## ప్రశ్నలు & జవాబులు

**43.** "వేయ్ మరు తోళిణై" అంటే ఏమిటి? ఆళ్వారు గోపిక తమ అందాన్ని గురించి ఎందుకు చెప్తున్నారు?

**జ.** "వేయ్ మరు తోళిణై" అంటే "వెదురు వంటి భుజములు" అని అర్థము. స్వామికి యిష్టమైనది గనుక ఆళ్వారు గోపిక తమ అందాన్ని గురించి చెప్తున్నారు.

**44.** ఆళ్వారు గోపిక శ్రీకృష్ణస్వామిని ఏమి వారిస్తున్నారు?

**జ.** ఆళ్వారు గోపిక శ్రీకృష్ణస్వామిని ఆలమందలను మేపుటకు వనములకు వెళ్ళవద్దని వారిస్తున్నారు.



# తి.మొ.(10-3-4), తి.మొ.(10-3-5), తి.మొ.(10-3-6), తి.మొ.(10-3-7)

## ప్రశ్నలు & జవాబులు

**45.** 16 వేలమంది గోపికలు పడే బాధ మొత్తం ఈమె ఒక్కతె భరిస్తున్నది. ఎవరు?
**జ.** 16 వేలమంది గోపికలు పడే బాధ మొత్తం ఆళ్వార్ గోపిక ఒక్కతే భరిస్తున్నది.

**46.** ఒక గోవు కాలికి ముల్లు గుచ్చుకుంటే శ్రీకృష్ణస్వామి తన తలకి చీము పట్టినంత బాధపడతారని స్వామి _______ చెప్పేవారు.
**జ.** ఒక గోవు కాలికి ముల్లు గుచ్చుకుంటే శ్రీకృష్ణస్వామి తన తలకి చీము పట్టినంత బాధపడతారని స్వామి "పిళ్ళై అముదనార్" చెప్పేవారు.

**47.** "అడిచ్చియోమ్ తలైమిశై నీయణియాయ్" అంటే ఏమిటి ? దీని ద్వారా మనం ఏమి నేర్చుకోవాలి?
**జ.** "అడిచ్చియోమ్ తలైమిశై నీయణియాయ్" అంటే "నీ శ్రీకరమును నా తలపై నీవే అలంకరించు" అని అర్థము. దీని ద్వారా ఎటువంటి విషయమునందైనా మన స్వప్రయత్నము కూడదని గ్రహించాలి.



# [తి.మొ.(10-3-4), తి.మొ.(10-3-5), తి.మొ.(10-3-6), తి.మొ.(10-3-7)]


## ప్రశ్నలు & జవాబులు

**48.** ఆలమందలను మేపుటకు వెళ్ళవద్దని ఆళ్వారు గోపిక ఎందుకు వారిస్తున్నారు? (7వ పాశురంలో)

**జ.** ఆలమందలను మేపుటకు వనమునకు వెళ్ళిన సమయంలో అసుర గణములు ఎదిరిస్తే స్వామికి ఎటువంటి అవద్యము జరుగుతుందోననే భయముతో కృష్ణయ్యను ఆలమందలను మేపుటకు వెళ్ళవద్దని ఆళ్వారు గోపిక వారిస్తున్నారు.

**49.** "అఴల్ మెఴుగిలుక్కు" అనుట ద్వారా ఆళ్వారు గోపిక ఏమి చెప్తున్నారు?

**జ.** "అఴల్ మెఴుగిలుక్కు" అనుట ద్వారా ఆళ్వారు గోపిక పశువులను మేపుటకు కృష్ణయ్య వెళ్ళినట్లైనచో అగ్ని దగ్గర ఉన్న మైనములా కరిగి నీరై పోతానని చెప్తున్నారు.



## తి.మొ.(10-3-8), తి.మొ.(10-3-9), తి.మొ.(10-3-10), తి.మొ.(10-3-11)

**ప్రశ్నలు & జవాబులు**

**50.** ఆళ్వారు గోపిక ఎందుకు కృష్ణయ్యని విడిచి ఉండలేనంటున్నారు?

**జ.** ఆళ్వారు గోపికకు కృష్ణయ్యపై అమితమైన ప్రేమ. శ్రీకృష్ణపరమాత్మ కలిసినప్పుడు చూపించే ప్రేమ ఆ స్వామిని విడిచి ఉండనివ్వదు. అందుకే ఆళ్వారు గోపిక కృష్ణయ్యను విడిచి ఉండ లేనని అంటున్నారు.

**51.** ఈ "వేయ్ మరు " పాశురాలు సేవిస్తే ఏమి ఫలితం లభిస్తుంది?

**జ.** ఈ "వేయ్ మరు" పాశురములు సేవించిన వారికి మొత్తము తిరువాయ్మొళ్ళి లన్నీ సేవిస్తే ఎటువంటి ఫలితము లభిస్తుందో అటువంటి ఫలితము లభిస్తుంది.



# తి.మొ.(10-3-8), తి.మొ.(10-3-9), తి.మొ.(10-3-10), తి.మొ.(10-3-11)

## ప్రశ్నలు & జవాబులు

**52.** ఆళ్వార్ తిరునగరిలోని పుష్కరిణి, నది పేరు వ్రాయండి.
**జ.** ఆళ్వార్ తిరునగరిలోని పుష్కరిణి పేరు "శంకణితుఱైవన్", నది పేరు "తామ్రపర్ణి (పొరునల్).“

**53.** కృష్ణయ్య ఒంటరిగా ______ కూడా తోడు లేకుండా వెళ్తున్నందుకు భయపడుతున్నారు పరాఙ్కుశ నాయిక.
**జ.** కృష్ణయ్య ఒంటరిగా బలరాముడు కూడా తోడు లేకుండా వెళ్తున్నందుకు భయపడుతున్నారు పరాఙ్కుశ నాయిక.

**తి.మొ.(10-3) వేయ్ మరు పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=f5sv0LFc8tQ&list=PLaXO6I4dXRbnhk_wost37OaPVFvQxOTME&index=5
**తి.మొ.(10-3) వేయ్ మరు పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbnhk_wost37OaPVFvQxOTME



*1. శార్వే తవ నెరిక్కు । దామోదరన్ తాళ్ గళ్ ।
కార్మేగ వణ్ణన్ । కమల నయన త్తన్ ॥
నీర్వానం మణ్ణెరి కాలాయ్ । నిన్ర నేమియాన్ ।
పేర్వాన వర్గళ్ । పిదర్ట్రుం పెరుమై యనే ॥ (2) 3924

2. పెరుమైయనే । వానత్తి మైయోర్క్కుం । కాండర్కు
అరు మైయనే । ఆగత్త ణై యాదార్కు ॥ ఎన్రుం
-- తిరుమెయ్ ఉర్రై గిన్ర । శం గణ్మాల్ । నాళుం
ఇరుమై వినై కడిందు । ఇంగెన్నై ఆళ్ గిన్రానే ॥

3. ఆళ్ గిన్రాన్ ఆజి*యాన్ । ఆరాల్ కుర్రై ఉడైయుం ।
మీళ్ గిన్రదు ఇల్లై । పిరవి తుయిర్ కడిందోం ॥
వాళ్ కెండై ఒణ్ కణ్ । మడప్పిన్నై తన్ కేళ్వన్ ।
తాళ్ కండు కొండు । ఎన్ తలై మేల్ పునైందేనే ॥

4. తలైమేల్ పునైందేన్ । శరణంగళ్ । ఆలిన్
ఇలైమేల్ తుయిన్రాన్ । ఇమై యోర్ వణంగ ॥
మలై మేల్ తాన్ నిన్రు । ఎన్ మనత్తుళ్ ఇరుందానై ।
నిలై పేర్కల్ ఆగామై । నిచ్చి త్తిరుందేనే ॥

5. నిచ్చి త్తిరుందేన్ । ఎన్నెంజం కజి*యామై ।
కై చక్కరత్తు । అణ్ణల్ కళ్వం । పెరిదు ఉడై యన్ ॥
మెచ్చ ప్పడాన్ పిరర్కు । మై పోలుం పాయ్ వల్లన్ ।
నచ్చ ప్పడుం నమక్కు । నాగత్త ణై యానే ॥

6. నాగత్త ణై యానై । నాడోరుం జ్ఞానత్తాల్ ।
ఆగత్త ణై ప్పార్ గట్కు । అరుళ్ శెయ్యుం అమ్మానై ॥
మాగత్తిళ మదియం । శేరుం శడై యానై ।
పాగత్తు వైత్తాన్ తన్ । పాదం పణిందేనే ॥

7. పణి నెంజే నాళుం । పరమ పరం పరనై ।
పిణి ఒన్రుం శారా । పిరవి కెడుత్తాళుం ॥
మణి నిన్ర శోది । మదు శూదన్ ఎన్నమ్మాన్ ।
అణి నిన్ర శెం పొన్ । అడల్ ఆజి*యానే ॥

8. ఆజి*యాన్ । ఆజి* అమరర్క్కుం అప్పాలాన్ ।
ఊజి*యా నూజి* పడైత్తాన్ । నిరై మేయిత్తాన్ ॥
పాజి* అంతోళాల్ । వరై ఎడుత్తాన్ పాదంగళ్ ।
వాజి* ఎన్నెంజే । మరవాదు వాజ్* కండాయ్ ॥

9. కండేన్ కమల మలర్ పాదం । కాండలుమే ।
విండే ఒజిం*ద । వినై ఆయిన వెల్లాం ॥
తొండే శెయిదెన్రుం । తొజు*దు వజి* ఒజు*గ ।
పండే పరమన్ । పణిత్త పణి వగయే ॥

10. వగైయాల్ మన మొన్రి । మాదవనై । నాళుం
పుగైయాల్ విళక్కాల్ । పుదు మలరాల్ నీరాల్ ॥
తిశై తోర్ అమరర్ గళ్ । శెన్రు ఇరైంజ నిన్ర ।
తగై యాన్ శరణం । తమర్ గట్కు ఓర్ పర్రే ॥

*11. పర్టైౄను పర్టిౄ । పరమ పరం పరనై ।
మర్టిౄండోళ్ మాలై । వజు*ది వళ నాడన్ ॥
శొర్టొౄడై అందాది । ఓరాయిరత్తు ళిప్పత్తుం ।
కర్టాౄర్ కోర్ పర్టాౄగుం । కణ్ణన్ కజ*ల్ ఇణైయే ॥ (2) 3934

# తి.మొ.(10-4) శార్వే పాశురాలు

## తి.మొ.(10-4) అవతారిక, తి.మొ.(10-4-1), తి.మొ.(10-4-2), తి.మొ.(10-4-3), తి.మొ.(10-4-4), తి.మొ.(10-4-5)

### ప్రశ్నలు & జవాబులు

**54.** భక్తి, ప్రపత్తి రెండూ వేరు వేరా? ఒకటేనా?

**జ.** భక్తి, ప్రపత్తి రెండూ ఒకటే. కానీ రెండింటిలో చిన్న భేదం ఉంది. భక్తి "మర్కట కిశోర న్యాయము" వంటిది. ప్రపత్తి "మార్జాల కిశోర న్యాయము" వంటిది. భగవంతుని విడచి ఉండలేని అవ్యక్త స్థితి భక్తి. భగవంతుని పట్ల ప్రేమకు పరాకాష్ట భక్తి. చేతనుడు తన సమస్త భారాన్ని భగవంతునిపై వేసి " నీవే తప్ప ఇతః పరం బెరుగ " అన్న తీరులో ఆశ్రయించడం ప్రపత్తి.

**55.** "ఇరుమై విన్లై కడిన్దు" అంటే ఏమిటి?

**జ.** "ఇరుమై విన్లై కడిన్దు" అంటే "పుణ్య పాప కర్మ ఫలములను తొలగించినాడు" అని అర్థము.



# తి.మొ.(10-4) అవతారిక, తి.మొ.(10-4-1), తి.మొ.(10-4-2), తి.మొ.(10-4-3), తి.మొ.(10-4-4), తి.మొ.(10-4-5)

## ప్రశ్నలు & జవాబులు

**56.** పంచభూతాలను సూచించే పాశురపదము వ్రాయండి.

**జ.** పంచభూతాలను సూచించే పాశురపదము "నీర్వానమ్ మణ్ణెరికాల్" నీర్ = నీరు; వానమ్ = మిన్ను; మణ్ = మన్ను; ఎరి = నిప్పు; కాల్ = గాలి.

**57.** పరమాత్మపై భక్తి / రుచి / ప్రేమ కలిగించేది, దానిని పెంచేది, ఫలమిచ్చేది ఏవి? (పాశురపదములు కూడా వ్రాయండి).

**జ.** ఆ కాఋమబ్బు వంటి తిరుమేని (కాఱ్మేగవణ్ణన్), తామరకన్ను (కమలనయనత్తాన్) లతో శోభిల్లెడు దామోదరుని అడుగు తామర (తామోదరన్తాళ్గళ్) లే పరమాత్మునిపై భక్తి / రుచి / ప్రేమ కలిగించేది, దానిని పెంచేది, ఫలమిచ్చేది.



# తి.మొ.(10-4) అవతారిక, తి.మొ.(10-4-1), తి.మొ.(10-4-2), తి.మొ.(10-4-3), తి.మొ.(10-4-4), తి.మొ.(10-4-5)

## ప్రశ్నలు & జవాబులు

**58.** సర్వేశ్వరునిపై విశ్వాసముంచిన వారికి ఆ స్వామి "శేషశాయి" అవుతాడు అనే పాశురము ఏది? అంతరార్ధ మేమిటి?

**జ.** సర్వేశ్వరునిపై విశ్వాసముంచిన వారికి ఆ స్వామి "శేషశాయి" అవుతాడు అనే పాశురపదము "నచ్చప్పడుం నమక్కు । నాగత్తణైయానే" అంటే "అనన్య ప్రయోజనుడైన ఆదిశేషుని అనుగ్రహించిన విధముగా మనలను శేషశాయి అనుగ్రహించును" అని అంతరార్ధము.



# తి.మొ.(10-4-6), తి.మొ.(10-4-7), తి.మొ.(10-4-8), తి.మొ.(10-4-9), తి.మొ.(10-4-10), తి.మొ.(10-4-11)

## ప్రశ్నలు & జవాబులు

**59.** చరమశ్లోకంలో లక్ష్మీసంబంధం చెప్పారా?

**జ.** చరమశ్లోకములో లక్ష్మీసంబంధము నేరుగా చెప్పలేదు. అమ్మ నిత్యానపాయని కావున చరమ శ్లోకములో "మామ్" అనుట ద్వారా శ్రీకృష్ణస్వామితో పాటు లక్ష్మీసంబంధము కూడా చెప్పినట్లు అవుతుంది. ఆళ్వార్ల పాశురంలో "మాధవనై" అనుట ద్వారా లక్ష్మీసంబంధము నేరుగా చెప్పబడినది.

**60.** శ్రీకృష్ణపరమాత్మ శ్రీపాదాలను పొందాలంటే ఏమి చెయ్యాలి? (ఫలశ్రుతి ఆధారంగా వ్రాయండి).

**జ.** శ్రీకృష్ణపరమాత్మ శ్రీపాదాలను సులభంగా పొందాలంటే "శార్వే తవనెఱిక్కు" (10-4) దశకమును అనుసంధానము చెయ్యాలి.



## [తి.మొ.(10-4-6), తి.మొ.(10-4-7), తి.మొ.(10-4-8), తి.మొ.(10-4-9), తి.మొ.(10-4-10), తి.మొ.(10-4-11)]

### ప్రశ్నలు & జవాబులు

**61.** నేటి పాశురాలలో లక్ష్మీ సంబంధం తెలిపిన పాశురమేది?

**జ.** నేటి వ్యాఖ్యానములో "వగైయాల్మనమొన్ఱి । మాదవనై ।" (10-4-10) అనే పాశురము లక్ష్మీ సంబంధము తెలిపిన పాశురము.

**62.** ఆళ్వార్లు తమ మనసుకి చెప్పే పాశురాలేవి ? ఆ మిషతో మనకు ఉపదేశం చేసే పాశురమేది?

**జ.** నేటి వ్యాఖ్యానములో "పణినెంజేనాళుమ్ । పరమ పరంపరనై ।" (10-4-7) మరియు "ఆఴియాన్ । ఆఴి అమరర్కుమప్పాలాన్ " (10-4-8 ) అనే పాశురములు ఆళ్వార్లు తమ మనసుకి చెప్పిన పాశురములు. ఆ మిషతో మనకు ఉపదేశం చేసే పాశురము "ఆఴియాన్ । ఆఴి అమరర్కుమప్పాలాన్" (10-4-8).

**తి.మొ.(10-4) శార్వే పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=riqSHYemLZ8&list=PLaXO6I4dXRbnNY64p2z0pcY4lA0nNi7A5&index=1

**తి.మొ.(10-4) శార్వే పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbnNY64p2z0pcY4lA0nNi7A5



# తి.మొ.(10-5) కణ్ణన్ కழலిణై పాశురాలు

*1. కణ్ణన్ కజ*లిణై । నణ్ణుం మన ముడై ఈర్ ॥
ఎణ్ణుం తిరునామం । తిణ్ణం నారణమే ॥   (2)   3935

2. నారణన్ ఎమ్మాన్ । పారణం గాళన్ ॥
వారణం తొలైత్త । కారణన్ తానే ॥

3. తానే ఉలగెల్లాం । తానే పడై త్తిడందు ॥
తానే ఉండు ఉమిజుం*దు । తానే ఆళ్వానే ॥

4. ఆళ్వాన్ ఆజి*నీర్ । కోళ్ వాయ్ అరవణై యాన్ ॥
తాళ్వాయ్  మలరిట్టు । నాళ్ వాయ్ నాడీరే ॥

5. నాడీర్ నాడోరుం । వాడా మలర్ కొండు ॥
పాడీర్ అవన్ నామం । వీడే పెరలామే ॥

*6. మేయాన్ వేంగడం । కాయా మలర్ వణ్ణన్ ॥
పేయార్ ములై ఉండ । వాయాన్ మాదవనే ॥  (2)

7. మాదవన్ ఎన్రెన్రు । ఓద వల్లీరేల్ ॥
తీదు ఒన్రు మడైయా । ఏదం శారావే ॥

8. శారా ఏదంగళ్ । నీరార్ ముగిల్ వణ్ణన్ ॥
పేరార్ ఓదువార్ । ఆరార్ అమర రే ॥

9. అమరర్కు అరియానై । తమర్ గట్కు ఎళియానై ॥
అమరత్తు ఒజు*వార్ గట్కు । అమర్ ఆవినై గళే ॥

10. వినై వల్ ఇరుళ్ ఎన్రుం । మునై గళ్ వెరువి పోం ॥
శునై నన్ మలరిట్టు । నినై మిన్ ఎడియానే ॥

*11. నెడియా నరుళ్ శూడుం । పడియాన్ శడగోపన్ ॥
నొడి ఆయిరత్తిప్పతు । అడియార్కరుళ్ పేరే ॥  (2)  3945

# తి.మొ.(10-5) అవతారిక, తి.మొ.(10-5-1), తి.మొ.(10-5-2), తి.మొ.(10-5-3), తి.మొ.(10-5-4), తి.మొ.(10-5-5)

**ప్రశ్నలు & జవాబులు**

**61.** ఆళ్వార్లు పరమపదం చేరే ముందు ఆఖరుగా ఏమి ఉపదేశిస్తున్నారు?
**జ.** ఆళ్వార్లు పరమపదం చేరే ముందు ఆఖరుగా భక్తులు అవలంభించ వలసిన పద్ధతులను గురించి ఉపదేశిస్తున్నారు.

**62.** త్రివిధ కరణాలతో కైంకర్యం చేయమని ఆళ్వార్లు ఉపదేశం చేసిన పాశుర పదములు వ్రాయండి.
**జ.** త్రివిధ కరణాలతో కైంకర్యం చేయమని ఆళ్వార్లు ఉపదేశం చేసిన పాశుర పదములు "నాడీర్ - పాడీర్ - వాడామలర్ కొండు". "నాడీర్" అనుట ద్వారా మానసిక కైంకర్యమును, "పాడీర్" అనుట ద్వారా వాచిక కైంకర్యమును మరియు "వాడామలర్ కొండు" అనుట ద్వారా కాయిక కైంకర్యమును చెయ్యమని ఆళ్వార్లు చేతనులకు ఉపదేశిస్తున్నారు.

**63.** ఆళ్వార్లు ఏ నామాన్ని అనుసంధించమని ఉపదేశిస్తున్నారు?
**జ.** ఆళ్వార్లు "నారాయణ" నామం అనుసంధించమని ఉపదేశిస్తున్నారు.



# తి.మొ.(10-5) అవతారిక, తి.మొ.(10-5-1), తి.మొ.(10-5-2), తి.మొ.(10-5-3), తి.మొ.(10-5-4), తి.మొ.(10-5-5)

## ప్రశ్నలు & జవాబులు

**64.** ఇప్పటి వరకు ఏఏ తి.మొ.లో ఆళ్వార్లు పరోపదేశం చేసారు?

**జ.** ఇప్పటి వరకు తి.మొ.(1-2) వీడుమిన్; తి.మొ.(2-2) తిణ్ణన్ వీడు; తి.మొ.(2-10) కిళరొళి; తి.మొ.(3-9) శొన్నాల్ విరోదం; తి.మొ.(4-1) ఒరునాయగమాయ్; తి.మొ.(4-10) ఒన్ఱుమ్ దేవుమ్; తి.మొ.(5-2) పొలిగ పొలిగ; తి.మొ.(6-3) నల్కురువమ్; తి.మొ.(7-10) ఇన్బం పయక్క; తి.మొ.(8-6) ఎల్లియుం; తి.మొ.(9-1) కొణ్డ పెణ్డీర్; తి.మొ.(9-10) మాలైనణ్ణి; తి.మొ.(10-5) కణ్ణన్ కళ్ళలిణై అనే తి.మొ.లలో ఆళ్వార్లు పరోపదేశము చేసారు.

**65.** "నణ్ణుమ్" అనుట ద్వారా ఆళ్వార్లు ఏం చెప్తున్నారు?

**జ.** "నణ్ణుమ్" అనుట ద్వారా ఆళ్వార్లు స్వతః సిద్ధముగా చేతనుల స్థానమైన పరమాత్మ శ్రీపాదపద్మములను "చేరమని" ఉపదేశించుచున్నారు.



## తి.మొ.(10-5) అవతారిక, తి.మొ.(10-5-1), తి.మొ.(10-5-2), తి.మొ.(10-5-3), తి.మొ.(10-5-4), తి.మొ.(10-5-5)

### ప్రశ్నలు & జవాబులు

**66.** నేటి వ్యాఖ్యానాన్ని అనుసరించి ఆళ్వార్లుకు, స్వామి ______కు అన్వయం చెప్తారు.

**జ.** నేటి వ్యాఖ్యానాన్ని అనుసరించి ఆళ్వార్లుకు, "స్వామి ఉడైయవరులకు" అన్వయం చెప్తారు.

**67.** "నారాయణ" తిరునామం అనుసంధించమని మరియు దాని అర్థాన్ని ( రెండు సమాసాల పరంగా ) ఏఏ పాశురాలలో అనుగ్రహించారు ఆళ్వార్లు?

**జ.** "నారాయణ" తిరునామం అనుసంధించమని మరియు దాని అర్థమును 2 వ పాశురములో "బహువ్రీహి సమాసము" పరముగాను మరియు 4 వ పాశురములో "తత్పురుష సమాసము" పరముగాను ఆళ్వార్లు అనుగ్రహించారు.



# తి.మొ.(10-5-6), తి.మొ.(10-5-7), తి.మొ.(10-5-8), తి.మొ.(10-5-9), తి.మొ.(10-5-10), తి.మొ.(10-5-11)

## ప్రశ్నలు & జవాబులు

**68.** ఎటువంటివారైనా ఈ ఒక్కనామం చెప్తే సమస్తపాపాలు తొలగిపోతాయి? ఏ నామం?

**జ.** ఎటువంటివారైనా "మాధవా!" అనే నామం చెప్తే వారి సమస్త పాపములు తొలగిపోతాయి.

**69.** ఈ పాశురాలు సేవిస్తే ఏమి లభిస్తుంది?

**జ.** ఆళ్వార్లకు కలిగిన నిత్య భగవదనుభవము, ఈ పాశురములు సేవించిన వారికి కూడా లభిస్తుంది.

**70.** ఆళ్వార్లు "విన్నైవల్లిరుళాన్తు మున్నైగళ్" అనుట ద్వారా ఏమి చెప్పారు?

**జ.** ఆళ్వార్లు "విన్నైవల్లిరుళాన్తు మున్నైగళ్" అనుట ద్వారా కర్మ, అవిద్య (అజ్ఞానము) ఆదిగాగల సమూహమును గూర్చి చెప్పారు.



## తి.మొ.(10-5-6), తి.మొ.(10-5-7), తి.మొ.(10-5-8), తి.మొ.(10-5-9), తి.మొ.(10-5-10), తి.మొ.(10-5-11)

**ప్రశ్నలు & జవాబులు**

**71.** పరమాత్మనే నమ్మిన వారికి ఆయన సులభుడు అనుటకు నేటి వ్యాఖ్యానపరంగా ఎవరెవరిని ఉదాహరించారు?

**జ.** పరమాత్మనే నమ్మిన వారికి ఆయన సులభుడు అనుటకు నేటి వ్యాఖ్యానపరముగా సుగ్రీవుడు, శబరి మరియు విశ్వామిత్రులను ఉదహరించారు.

**72.** పరమాత్మను "దర్శించి" ఆశ్రయించాలంటే ఎలా సాధ్యం?

**జ.** పరమాత్మను "దర్శించి" ఆశ్రయించాలంటే తిరుమలలో వేంచేసిన శ్రీనివాసుడ్ని దర్శించి, నిత్యము నీటి పట్టున ఉన్న, వాడని స్వచ్ఛమైన పూలను సమర్పించి సేవించాలి. అలా సాధ్యము కాకపోతే కనీసము స్వామిని తలచుకోవాలి.

**73.** ద్వయానుసంధానం వలన మన పాపాలన్నీ పోతాయని ఏ పాశురంలో చెప్పారు?

**జ.** ద్వయానుసంధానం వలన మన పాపాలన్నీ పోతాయని "మాదవనెన్ఱెఱు। ఒదవల్లీరేల్" (10-5-7) పాశురములో చెప్పారు.

**తి.మొ.(10-5) కణ్ణన్ కழలిణై పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=0ckHJcz79TI&list=PLaXO6I4dXRbkaGds-B2h_W585UwrDt2PK&index=1

**తి.మొ.(10-5) కణ్ణన్ కழలిణై పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbkaGds-B2h_W585UwrDt2PK



*1. అరుళ్ పెరువార్ అడియార్ । తమ్ అడియనేర్కు । ఆజి*యాన్
అరుళ్ తరువాన మై గిన్రాన్ । అదు నమదు విది వగైయే ॥
ఇరుళ్ తరు మా ఞాలత్తుళ్ । ఇని ప్పిరవి యాన్ వేండేన్ ।
మరుళొజి* నీ మడ నెంజే । వాట్టార్ట్రాన్ అడి వణంగే ॥ (2) 3946
2. వాట్టార్ట్రాన్ అడి వణంగి । మా ఞాల ప్పిర ప్పరుప్పాన్ ।
కేట్టాయే మడనెంజే । కేశవన్ ఎంబెరుమానై ॥
పాట్టాయ పలపాడి । పజ* వినై గళ్ పర్ట్రిరుత్తు ।
నాట్టార్ ఓడియల్ ఒజిం*దు । నారణనై నణ్ణినమే ॥
3. నణ్ణినం నారాయణనై । నామంగళ్ పలశొల్లి ।
మణ్ణులగిల్ వళమిక్క । వాట్టార్ట్రాన్ వందు ॥ ఇన్రు
-- విణ్ణులగం తరువా నాయ్ । విరై గిన్రాన్ విది వగైయె ।
ఎణ్ణిన వారాకా । ఇ క్కరుమంగళ్ ఎన్నెంజే ॥
4. ఎన్నెంజత్తుళ్ ఇరుందు । ఇంగిరుం తమిజ్* నూలివై మొజిం*దు।
వన్ నెంజత్తు ఇరణియనై । మార్విడంద వాట్టార్ట్రాన్ ॥
మన్నంజ బారదత్తు । పాండవర్కాయ్ ప్పడై తొట్టాన్ ।
నన్నెంజే నం పెరుమాన్ । నమక్కరుళ్ తాన్ శెయివానే ॥
5. వానేర వజి* తంద । వాట్టార్ట్రాన్ పణి వగైయే ।
నానేర ప్పెరుగిన్రేన్ । నరకత్తై నగునెంజే ॥
తేనేరు మలర్ త్తుళవం । తిగజ్* పాదన్ । శెజుం* పరవై
తానేరి త్తిరివాన । అ త్తాళిణై ఎన్ తలై మేలే ॥
6. తలైమేల తాళిణైగళ్ । తామరై క్కణ్ ఎన్నమ్మాన్ ।
నిలై పేరాన్ ఎన్నెంజత్తు । ఎప్పొజు*దుం ఎంబెరుమాన్ ॥
మలై మాడత్ అరవణై మేల్ । వాట్టార్ట్రాన్ మదమ్మిక్క ।
కొలై ఆనై మరు ప్పొశిత్తాన్ । కురై కజ*ల్ గళ్ కురుగి నమే ॥
7. కురై కజ*ల్ గళ్ కురుగినం । నం గోవిందన్ కుడి క్కొండాన్ ।
తిరై కుజు*వు కడల్ పుడై శూజ్* । తెన్నాట్టు తిలద మన్న ॥
వరై కుజు*వు మణి మాడ । వాట్టార్ట్రాన్ మల రడిమేల్ ।
విరై కుజు*వు నరుం తుళవం । మెయినిన్రు కమజు*మే ॥
8. మెయి నిన్రు కమజు* తుళవ। విరై ఏరు తిరు ముడియన్ ।
కైనిన్ర శక్కరత్తన్ । కరుదు మిడం పొరుదు పునల్ ॥
మైనిన్ర వరై పోలుం । తిరు ఉరువ వాట్టార్ట్రిర్కు ।
ఎనన్రి శెయిదేనా । ఎన్నెంజిల్ తిగజ్వ*దువే ॥
9. తిగజ్* గిన్ర తిరుమార్బిల్ । తిరు మంగై తన్నొడుం ।
తిగజ్* గిన్ర తిరు మాలార్ । శేర్విడం తణ్ వాట్టారు ॥
పుగజ్* గిన్ర పుళ్ళూర్తి । పోర రక్కర్ కులం కెడుత్తాన్ ।
ఇగజ్* విన్రి ఎన్నెంజత్తు । ఎప్పొజు*దుం పిరియానే ॥

10. పిరియా దాట్ శెయ్యేన్రు । పిర ప్పరుత్తు ఆళర క్కొండాన్ ।
అరియాగి ఇరణి యనై । ఆగం కీండాన్ అన్రు ॥
పెరియార్కు ఆట్ పట్ట క్కాల్ । పెరాద పయన్ పెరుమారు ।
వరివాళ్ వాయ్ అరవణై మేల్ । వాట్టార్ట్రాన్ కాట్టిననే ॥
*11. కాట్టి త్తన్ కనై కజ*ల్ గళ్ । కడు నరగం పుగల్ ఒజి*త్త ।
వాట్టార్ట్రు ఎంబెరుమానై । వళం కురుగూర్ శడగోపన్ ॥
పాట్టాయ తమిజ్* మాలై । ఆయిరత్తు ళిప్పత్తుం -
కేట్టు । ఆరార్ వానవర్ గళ్ । శెవి క్కినియ శెం జొల్లే ॥ (2) 3956

# తి.మొ.(10-6) అరుళ్ పెఱువార్ పాశురాలు

# తి.మొ.(10-6) అవతారిక, తి.మొ.(10-6-1), తి.మొ.(10-6-2), తి.మొ.(10-6-3)

**ప్రశ్నలు & జవాబులు**

**74.** ఆళ్వార్లను పరమపదం తీసుకువెళ్ళాలని పరమాత్మ ఎందుకు త్వరపడుతున్నాడు!?


**జ.** ఆళ్వార్లకు మధ్యమ పరమనిష్ఠయైన భాగవత ప్రావణ్యము పట్ల మిక్కిలి మక్కువ ఉండుట వలన ప్రీతి చెంది పరమాత్మ ఆళ్వార్లతో ఏకాంతంగా గడపాలని నిశ్చయించుకుని ఆళ్వార్లను పరమ పదమునకు తీసుకువెళ్ళాలని త్వర పడుతున్నాడు.

**75.** నేటి వ్యాఖ్యానం ద్వారా మనం ఆచరణ పర్యంతం ఏమి అవలంబించాలి?

**జ.** నేటి వ్యాఖ్యానము ద్వారా మనము ఆజన్మాంతము ఈర్ష్య, అసూయలను విడచి పెట్టి, భగవద్భక్తుల దాసులకు దాసులుగా నడచుచు, భగవత్కైంకర్యము చేసుకొనుచు, సజ్జీవనమును గడుప వలెనను విషయమును గ్రహించి అవలంబించాలి.

**76.** ఆళ్వార్లు "విదివకైయే" అనుట ద్వారా "పరమాత్మ తమ అనుమతి కోసం ఎదురుచూస్తున్నాడు" అని ఎందుకంటున్నారు?

**జ.** ఆళ్వార్లు తొలిదశలో "విదివకైయే" అనుట ద్వారా "పరమాత్మ తమ అనుమతి కోసం ఎదురుచూస్తున్నాడు" అని అంటున్నారు. పరమాత్మ ఆళ్వార్ల అనుమతి లేకుండా ఆళ్వార్లను పరమపదం తీసుకొని వెళితే, పరమాత్మ పురుషోత్తమత్వానికి భంగం వాటిల్లుతుంది కనుక పరమాత్మ తమ అనుమతి కోరుతున్నాడని ఆళ్వార్లు "విదివకైయే" అంటున్నారు.



# తి.మొ.(10-6) అవతారిక, తి.మొ.(10-6-1), తి.మొ.(10-6-2), తి.మొ.(10-6-3)

## ప్రశ్నలు & జవాబులు

**77.** సర్వస్వతంత్రుడైన స్వామి ఆళ్వార్ల అనుమతి కోసం ఎందుకు చూడాలి?

**జ.** ఆళ్వార్ల అనుమతి లేకుండా ఆళ్వార్లను పరమ పదమునకు తీసుకొని వెళితే పరమాత్మ పురుషోత్తమత్వము కుంటుపడుతుంది. ఆళ్వార్లు పరమాత్మకు సకల విధ కైంకర్యముల నొనరించు భాగ్యాన్ని ప్రసాదించమని పరమాత్మను కోరుకున్నారు తప్ప తమను పరమపదము తీసుకొని వెళ్ళమని కోరుకోలేదు. గతములో పరమాత్మ ఆళ్వార్లను పరమ పదానికి రమ్మని ఆహ్వానిస్తే ఆళ్వార్లు "తిరువాఱన్ విళై " దివ్యదేశముపై వ్యామోహముతో పరమపదానికి వెళ్ళడానికి అంగీకరించలేదు. అందుకే సర్వస్వతంత్రుడైన స్వామి ఆళ్వార్ల అనుమతి కోసము ఎదురు చూడ వలసి వచ్చింది.

**78.** "తిరువాట్టారు" దివ్యదేశ పెరుమాళ్ళ, తాయార్ల తిరునామాలు వ్రాయండి.

**జ.** "తిరువాట్టారు" దివ్యదేశ మూలవరుల తిరునామము "ఆదికేశవ పెరుమాళ్", ఉత్సవరుల తిరునామము "మాధవన్". తాయార్ల తిరునామములు "పద్మినీ నాచ్చియార్" మరియు "మరకతవల్లి నాచ్చియార్".



## తి.మొ.(10-6-4), తి.మొ.(10-6-5), తి.మొ.(10-6-6), తి.మొ.(10-6-7)

### ప్రశ్నలు & జవాబులు

**79.** ఆళ్వార్లు దృష్టిలో నరకమంటే ఏమిటి?
**జ.** ఆళ్వార్ల దృష్టిలో పరమాత్మను విడివడి వుండడమే నరకము.

**80.** "తిరువాయ్ మొళ్ళి ఒక శాస్త్రం" అని ఎందుకు చెప్పవచ్చు?
**జ.** ప్రపన్నుల లక్షణము లేమిటి? వారెలాఉండాలి? అనే విషయాలను సవివరముగా అందించుట వలనను, సంగీత సాహిత్య సమన్వయముగ కవిత్వము ఎలా చెప్పాలి? అనే విషయమును కూడా తెలియ చేసినది కావున "తిరువాయ్ మొళ్ళి"ని ఒక శాస్త్రమని చెప్పవచ్చును.



# తి.మొ.(10-6-4), తి.మొ.(10-6-5), తి.మొ.(10-6-6), తి.మొ.(10-6-7)


## ప్రశ్నలు & జవాబులు

**81.** "కుడికొణ్డాన్" అనుట ద్వారా ఏమి తెలుస్తుంది?

**జ.** "కుడికొణ్డాన్" అనుట ద్వారా పరమాత్మ సపరివారసమేతంగా ఆళ్వార్ల వద్దకు వచ్చారని తెలుస్తుంది.

**82.** ఈ తి.మొ.లో సర్వేశ్వరుని యొక్క ______ అనే గుణాన్ని కీర్తిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**జ.** స్వామి నమ్మాళ్వార్లు ఈ తి.మొ.లో సర్వేశ్వరుని యొక్క "ఆశ్రితపారతంత్ర్యము" అనే గుణాన్ని కీర్తిస్తున్నారు.



## తి.మొ.(10-6-8), తి.మొ.(10-6-9), తి.మొ.(10-6-10), తి.మొ.(10-6-11)

### ప్రశ్నలు & జవాబులు

**83.** ఎందుకని "తిరువాయ్ మొళ్ళి" వినే కొద్దీ వినాలనిపిస్తుంది!?
**జ.** ఆళ్వార్లు త్రికరణములతో కేవలము భగవద్గుణముల ననుభవించి అందించి నందు వలన "తిరువాయ్ మొళ్ళి" వినే కొద్దీ వినాలనిపిస్తుంది.

**84.** తిరువాట్టారులోని స్వామి ఆళ్వార్ల మదిలో ఏవిధంగా స్థిరంగా ఉన్నాడని వ్యాఖ్యానించారు?
**జ.** ఆళ్వార్ల మదిలో తిరువాట్టారులోని స్వామి చేయి కాలినవాడు చందనములో చేయిపెట్టి తియ్యని విధముగా స్థిరముగా ఉన్నాడని వ్యాఖ్యానించారు.

**85.** సర్వేశ్వరుని శ్రీహస్తంలో చక్రం ______ వలె ఆశ్రిత శత్రునిరసన అనంతరం తిరిగి చేతిని అలంకరిస్తుంది.
**జ.** సర్వేశ్వరుని శ్రీహస్తములో చక్రము సుగ్రీవాళ్వాన్ వలె ఆశ్రిత శత్రునిరసన అనంతరం తిరిగి చేతిని అలంకరిస్తుంది.



## తి.మొ.(10-6-8), తి.మొ.(10-6-9), తి.మొ.(10-6-10), తి.మొ.(10-6-11)

**ప్రశ్నలు & జవాబులు**

**86.** ఈ సంసార క్రౌర్యం కారణంగా ______ అంతటి పరమ భాగవతోత్తముడే నరనారాయణులతో యద్ధానికి తలపడ్డాడు!

**జ.** ఈ సంసార క్రౌర్యం కారణంగా ప్రహ్లాదాళ్వాన్ అంతటి పరమ భాగవతోత్తముడే నరనారాయణులతో యుద్ధానికి తలపడ్డాడు.

**87.** ఈ "అరుళ్ పెఱువార్" పాశురాలు సేవిస్తే ఏమి లభిస్తుంది?

**జ.** ఈ "అరుళ్ పెఱువార్" పాశురములు సేవించిన వారికి నిత్యసూరులకు లభించిన భాగ్యము లభిస్తుంది.




**తి.మొ.(10-6) అరుళ్ పెఱువార్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=EMwi2H7RwFY&list=PLaXO6I4dXRbmvxWs8Hlmkub7FcNHfUAzp&index=1

**తి.మొ.(10-6) అరుళ్ పెఱువార్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbmvxWs8Hlmkub7FcNHfUAzp

*1. శెంజొర్ కవి గాళ్ ఉయిర్ గాత్తు ఆట్ చెయ్ మిన్ । తిరుమాలిరుం జోలై ।
వంజ క్కళ్వన్ మామాయన్ । మాయ క్కవియాయ్ వందు ॥ ఎన్
-- నెంజం ఉయిరుం ఉళగళందు । నిన్రార్ అరియా వణ్ణం । ఎన్
- నెంజుం ఉయిరుమవై ఉండు । తానేయాగి నిరైందానే ॥ (2) 3957
2. తానే యాగి నిరైందు । ఎల్లా ఉలగు ముయిరుం తానే యాయ్ ।
తానేయా నెన్బానాగి । తన్నై త్తానే తుదిత్తు ॥ ఎనక్కు
--తేనే పాలే కన్నలే అముదే । తిరుమాలిరుం జోలై ।
క్కోనేయాగి నొన్రొజిం*దాన్ । ఎన్నై ముర్తుం ఉయిరుండే ॥
3. ఎన్నై ముర్తుం ఉయిరుండు । ఎన్మాయ ఆక్కై ఇదనుళ్ పుక్కు ।
ఎన్నై ముర్తుం తానేయాయ్ । నిన్ర మాయ వమ్మాన్ శేర్ ॥
తెన్నన్ తిరుమాలిరుం జోలై । తిశై కై కూప్పి చ్చేరంద యాన్ ।
ఇన్నుం పోవేనే కొలో । ఎంగొలమ్మాన్ తిరు అరుళే ॥
4. ఎంగొలమ్మాన్ తిరు అరుళ్ గళ్ । ఉలగు ముయిరుం తానేయాయ్ ।
నంగు ఎన్ ఉడలం కైవిడాన్ । ఞాలత్తూడే నడందు ఉజ*క్కి ॥
తెన్గొళ్ దిశైక్కు తిలద మాయ్ నిన్ర । తిరుమాలిరుం జోలై।
నన్గళ్ కున్రం కైవిడాన్ । నణ్ణా అశురర్ నలియవే ॥
5. నణ్ణా అశురర్ నలి వెయిద । నల్ల అమరర్ పొలివెయిద ।
ఎణ్ణాదన గళ్ ఎణ్ణుం । నల్ మునివర్ ఇన్బం తలై చిరప్ప ॥
పణ్ణార్ పాడలిన్ కవిగళ్ । యానాయ్ తన్నై తాన్ పాడి ।
తెన్నా వెన్నుం ఎన్నమ్మాన్ । తిరుమాలిరుం జోలై యానే ॥
6. తిరుమాలిరుం జోలై యానే యాగి । శెజు* మూ ఉలగుం । తన్
-- ఒరు మా వయిర్తి నుళ్ళే వైత్తు । ఊజి* యూజి* తలై అళిక్కుం ॥
తిరుమాలెన్నై ఆళుమాల్ । శివనుం పిరమనుం కాణాదు ।
అరుమా లెయిది అడిపరవ । అరుళై ఈంద అమ్మానే ॥
7. అరుళై యీ ఎన్నమ్మానే ఎన్రుం । ముక్కణ్ణమ్మానుం ।
తెరుళ్ గొళ్ పిరమ నమ్మానుం । తేవర్ కోనుం దేవరుం ॥
ఇరుళ గళ్ కడియుం మునివరుం । ఏత్తు మమ్మాన్ తిరుమలై ।
మరుళ్ గళ్ కడియుం మణిమలై । తిరు మాలిరుం జోలై మలైయే ॥
*8. తిరుమాలిరుం జోలై మలైయే । తిరు పార్కడలే ఎన్ తలైయే ।
తిరుమాల్ వైకుందమే । తన్ తిరు వేంగడమే ఎనదుడలే ॥
అరుమా మాయత్ ఎనదు యిరే । మనమే వాక్కే కరుమమే।
ఒరుమా నొడియుం పిరియాన్ । ఎన్నూజి* ముదల్వ నొరువనే ॥ (2)
9. ఊజి* ముదల్వ నొరువనే ఎన్నుం । ఒరువన్ ఉలగెల్లాం ।
ఊజి* తోరుం తన్నుళ్ళే । పడైత్తు కాత్తు కెడుత్తు ఉజ*లుం ॥
ఆజి* వణ్ణన ఎన్నమ్మాన । అం తణ్ తిరుమాలిరుం జోలై ।
వాజి* మనమే కైవిడేల్ । ఉడలుం ఉయిరుం మంగ ఒట్టే ॥

10. మంగ ఒట్టు ఉన్ మామాయై । తిరుమాలిరుం జోలై మేయ ।
నంగళ్ కోనే యానే నీ యాగి । ఎన్నై అళిత్తానే ॥
పొంగు ఐంబులనుం పొరి ఐందుం । కరుం ఏం తిరియం ఐంబూదం ।
ఇంగు ఇవ్వుయిర్ ఏయ్ పిర కిరుది । మానాంగార మనం గళే ॥
*11. మానాంగార మనం కెడ । ఐవర్ వన్ కైయర్ మంగ ।
తానాంగార మాయ్ పుక్కు । తానే తానే ఆనానై ॥
తేనాంగార పొజి*ల్ కురుగూర్ । చడగోపన్ శొల్లాయిరత్తుళ్ ।
మానాంగారత్తు ఇవైపత్తుం । తిరుమాలిరుం జోలై మలైక్కే ॥ (2) 3967

# తి.మొ.(10-7) శెజ్జొల్ పాశురాలు

# తి.మొ.(10-7) అవతారిక, తి.మొ.(10-7-1), తి.మొ.(10-7-2), తి.మొ.(10-7-3)

## ప్రశ్నలు & జవాబులు

**88.** ఆళ్వార్ల చేత "తిరువాయ్ మొళ్గి" పాడించాలనే మిషతో వచ్చి పరమాత్మ ఏం చేసాడు?!

**జ.** ఆళ్వార్ల చేత "తిరువాయ్ మొళ్గి" పాడించాలనే మిషతో వచ్చి పరమాత్మ ఆళ్వార్ల శరీరముపై మక్కువ ఎక్కువగా పెంచుకున్నారు.

**89.** ఈ "శెజ్ఞొల్" తి.మొ.లో ఏ దివ్యదేశానికి మఙ్గళాశాసనం చేసారు? ఏ గుణాన్ని కీర్తించారు?

**జ.** ఈ " శెజ్ఞొల్ " తి.మొ.లో "తిరుమాలిరుంజ్ఞోలై" దివ్యదేశానికి మఙ్గళాశాసనం చేసారు. స్వామి సౌశీల్య గుణమును కీర్తించారు.



# తి.మొ.(10-7) అవతారిక, తి.మొ.(10-7-1), తి.మొ.(10-7-2), తి.మొ.(10-7-3)

## ప్రశ్నలు & జవాబులు

**90.** "శెఞ్జొల్ కవికాళ్" అంటే ఏమిటి?

**జ.** "శెఞ్జొల్ కవిగాళ్" అంటే "అందమైన కవిత్వము చెప్పెడు కవులారా!" అని అర్థము. అనన్యప్రయోజనముగా స్వామి కల్యాణ గుణములను కీర్తించుచు వాచిక కైంకర్యము చేసుకొను కవులను సంబోధన చేస్తూ ఆళ్వార్లు "శెఞ్జొల్ కవిగాళ్" అంటున్నారు.

**91.** "తిరుమాలిరుంఞ్జోలై" దివ్యదేశంలో పెరుమాళ్ళ విశేషమేమిటి?

**జ.** "తిరుమాలిరుంఞ్జోలై" దివ్యదేశములో మూలవరులు మరియు ఉత్సవరులు కూడా పఞ్చాయుధములు ధరించి దర్శనమిస్తారు.



# తి.మొ.(10-7-4), తి.మొ.(10-7-5), తి.మొ.(10-7-6), తి.మొ.(10-7-7), తి.మొ.(10-7-8), తి.మొ.(10-7-9), తి.మొ.(10-7-10), తి.మొ.(10-7-11)

## ప్రశ్నలు & జవాబులు

**92.** ఈ రెండు గ్రంథాలుంటే శ్రీ సంప్రదాయం సుస్థిరంగా ఉంటుంది! ఏ గ్రంథాలు?

**జ.** ఈ రెండు గ్రంథాలుంటే శ్రీ సంప్రదాయం సుస్థిరంగా ఉంటుంది. అవి: ౦౧: శ్రీరామాయణమ్; ౦౨: తిరువాయ్ మొళి.

**93.** ఆళ్వార్లు "ఎన్నుడలమ్", "నఙ్గళ్ కున్ఱమ్" అని ఎందుకంటున్నారు? అర్థాలు కూడా వ్రాయండి.

**జ.** "ఎన్నుడలమ్" అంటే "నా శరీరము" అనియు "నఙ్గళ్ కున్ఱమ్" అంటే "మన కొండ" అనియు అర్థములు. ఆళ్వార్లు పరమాత్మ ఆదరించిన శరీరము కాబట్టి తమ శరీరమును "ఎన్నుడలమ్" అనియు మరియు తమను పొందుటకై పరమాత్మ ప్రీతితో వేంచేసి యున్న పర్వతము కాబట్టి "తిరుమాలిరుంఙ్జోలై" ను "నఙ్గళ్ కున్ఱమ్" అనియు అంటున్నారు.

**94.** స్వామి ______ అనే పూర్వాచార్యులు తి.మొ. ప్రబంధం యొక్క వైభవాన్ని చెప్పారు. (నేటి వ్యాఖ్యానపరంగా వ్రాయండి)

**జ.** స్వామి నంబి "తిరువఴుదినాడుదాసర్" అనే పూర్వాచార్యులు తి.మొ. ప్రబంధం యొక్క వైభవాన్ని చెప్పారు.



# తి.మొ.(10-7-4), తి.మొ.(10-7-5), తి.మొ.(10-7-6), తి.మొ.(10-7-7), తి.మొ.(10-7-8), తి.మొ.(10-7-9), తి.మొ.(10-7-10), తి.మొ.(10-7-11)

## ప్రశ్నలు & జవాబులు

**95.** ఆళ్వార్ల శిరస్సును ______, ______ తోను; ఆళ్వార్ల దివ్యతిరుమేనిని ______, ______ తోను సమానంగా ఆదరించాడు స్వామి.

**జ.** ఆఴ్వార్ల శిరస్సును "తిరుమాలిరుంఞ్జోలై పర్వతము"తోను మరియు "పాలకడలి"తోను; ఆఴ్వార్ల దివ్యతిరుమేనిని "పరమపదము"తోను మరియు "వేంకటాచలము"తోను సమానంగా ఆదరించాడు స్వామి.

**96.** అనన్యప్రయోజనలైన వారికి రక్షణకైనా, శత్రునిరసనకైనా అంతా ______ యే! (5వ పాశురం ఆధారంగా వ్రాయండి)

**జ.** అనన్యప్రయోజనులైన వారికి రక్షణకైనా, శత్రునిరసనకైనా అంతా "తిరువాయ్మొఴి"యే.

**97.** ప్రకృతి 24 తత్త్వాలను ఆళ్వార్లు ఈ తి.మొ.లో ఏ పాశురంలో తెలిపారు? పాశురపదాలు వ్రాయండి.

**జ.** ప్రకృతి 24 తత్త్వములను ఆఴ్వార్లు ఈ తి.మొ.లో 10వ పాశురములో తెలిపారు. పాశురపదములు ౦౧: ఐమ్బులమ్ = శబ్దాదులైదు; ౦౨: పొఱియైన్దుమ్ = పఞ్చజ్ఞానేన్ద్రియములు; ౦౩: కరుమేన్ద్రియమ్ = పఞ్చకర్మేంద్రియములు; ౦౪: ఐమ్బూదమ్ = పఞ్చభూతములు; ౦౫: పిరవిరుతి = ప్రకృతి; ౦౬: మానమ్ = మహత్; ౦౭ : మనమ్ = మనస్సు; ౦౮: ఉయిరేయ్ = జీవుడు.



## తి.మొ.(10-7-4), తి.మొ.(10-7-5), తి.మొ.(10-7-6), తి.మొ.(10-7-7), తి.మొ.(10-7-8), తి.మొ.(10-7-9), తి.మొ.(10-7-10), తి.మొ.(10-7-11)

## ప్రశ్నలు & జవాబులు

**98.** ఏ కారణంగా ఆళ్వార్లు పాడినదానికి "తందానతాన" అన్నవిధంగా పరమాత్మ కూడా వంత పాడుతున్నారు?

**జ.** తిరువాయ్ మొళ్ళి వినిన ఆనందములో ఆళ్వార్లు పాడిన దానికి "తందానతాన" అన్న విధముగా పరమాత్మ కూడా వంత పాడుతున్నారు.

**99.** ఆళ్వార్లు ఈ తి.మొ.లో ఆఖరి పాశురంలో ఏమి చెప్పారు?

**జ.** ఆళ్వార్లు ఈ తి.మొ.లో ఏ తిరుమాలిరుంఙ్జోలై గురించిన పాడారో ఆ తిరుమాలిరుంఙ్జోలై పర్వతమునకే యీ తి.మొ.ని అంకితమిస్తున్నట్లు ఆఖరి పాశురములో చెప్పారు.




**తి.మొ.(10-7) శెఙ్జొల్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=d1d_K1S_Z5o&list=PLaXO6I4dXRbnphFTJCMpORJQQBiORbBNy&index=1

**తి.మొ.(10-7) శెఙ్జొల్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbnphFTJCMpORJQQBiORbBNy

*1. తిరుమాలిరుం జోలై మలై । ఎన్రేన్ ఎన్న ।
తిరుమాల్ వందు। ఎన్నెంజు నిరైయ ప్పుగుందాన్ ॥
కురుమా మణి ఉందు పునల్ । పొన్ని త్తెన్ బాల్ ।
తిరుమాల్ శెన్రు శేర్విడం । తెన్ తిరుప్పేరే ॥ (2) 3968
2. పేరే ఉరైగిన్ర పిరాన్ । ఇన్రు వందు ।
పేరే నెన్రు । ఎన్నెంజు నిరైయ ప్పుగుందాన్ ॥
కారేజు* కడలేజు* । మలై ఏజ్* ఉలగుండుం ।
ఆరా వయిర్ట్రానై । అడంగ పిడిత్తేనే ॥
3. పిడిత్తేన్ పిరవి కెడుత్తేన్ । పిణి శారేన్ ।
ముడిత్తేన్ మనై వాజ్* కైయుళ్ । నిర్పదు ఓర్ మాయైయై ॥
క్కొడి గోపుర మాడంగళ్ శూజ్* । తిరుప్పేరాన్ ।
అడి చేర్వదు ఎనక్కు । ఎళిదు ఆయిన వారే ॥
4. ఎళిదాయిన వారెన్రు । ఎన్ కణ్ గళ్ కళిప్ప ।
కళి దాగియ శింద్దైయ నాయ్ । కళిక్కు ఇన్రేన్ ॥
కిళి దావియ శోలైగళ్ శూజ్* । తిరుప్పేరాన్ ।
తెళిదాగియ । శేణ్ విశుంబు తరువానే ॥
5. వానే తరువాన్ । ఎనక్కా ఎన్నొ డొట్టి ।
ఊనేయ్ కురంబై । ఇదనుళ్ పుగుందు ॥ ఇన్రు
-- తానే తడు మార్ట్ర వినైగళ్ । తవిర్త్తాన్ ।
తేనేయ్ పొజి*ల్ । తెన్ తిరుప్పేర్ నగరానే ॥
6. తిరుప్పేర్ నగరాన్ । తిరుమాలిరుం జోలై ।
పొరుప్పే ఉరై గిన్ర పిరాన్ । ఇన్రు వందు ॥
ఇరుప్పే నెన్రు । ఎన్నెంజు నిరైయ ప్పుగుందాన్ ।
ఇరుప్పే పెర్ట్రు । అముద ముండు కళిత్తేనే ॥
7. ఉండు కళిత్తేర్కు । ఉంబరెన్ కురై ।
మేలై తొండు కళిత్తు । అంది తొజుం* శొల్లు ప్పెర్ట్రేన్ ॥
వండు కళిక్కుం పొజి*ల్ శూజ్* । తిరుప్పేరాన్ ।
కండు కళిప్ప । కణ్ణుళ్ నిన్ర గలానే ॥
8. కణ్ణుళ్ నిన్రు అగలాన్ । కరుత్తిన్ కణ్ పెరియన్ ।
ఎణ్ణిల్ నుణ్ పొరుళ్ । ఏజ* ఇశై ఇన్ శువై తానే ॥
వణ్ణ నన్ మణి మాడంగళ్ శూజ్* । తిరుప్పేరాన్ ।
తిణ్ణ మెన్ మనత్తు ప్పుగుందాన్ । శెరిందు ఇన్రే ॥
9. ఇన్రెన్నై ప్పొరుళాక్కి । త్తన్నై ఎన్నుళ్ వైత్తాన్ ।
అన్రు ఎన్నై ప్పురం పోగ ఉణర్త్తదు । ఎన్ శెయివాన్ ॥
కున్రెన్న తిగజ్* మాడంగళ్ శూజ్* । తిరుప్పేరాన్ ।
ఒన్రు ఎనక్కు అరుళ్ శెయ్య । ఉణర్ తల్ ఉర్ట్రేనే ॥
*10. ఉర్ట్రేను గందు పణి శెయిదు । ఉనపాదం
పెర్ట్రేన్ । ఈదే ఇన్నుం । వేండువ దెందాయ్ ॥
కర్ట్రార్ మరై వాణర్ గళ్ వాజ* । తిరుప్పేర్ ఆర్కు ।
అర్ట్రార్ అడియార్ తమక్కు । అల్లల్ నిల్లావే ॥ (2)

*11. నిల్లా అల్లల్ నీళ్ వయల్ శూజ్* । తిరుప్పేర్ మేల్ ।
నల్లార్ పలర్ వాజ్* । కురుగూర్ చడగోపన్ ॥
శొల్లార్ తమిజ్* । ఆయిరత్తుళ్ ఇవైపత్తుం -
వల్లార్ । తొండర్  ఆళ్వదు । శూజ్* పొన్ విశుంబే ॥ (2)    3978

# తి.మొ.(10-8)
# తిరుమాలిరుఞ్జోలై
# పాశురాలు

# తి.మొ.(10-8) అవతారిక, తి.మొ.(10-8-1), తి.మొ.(10-8-2), తి.మొ.(10-8-3)

## ప్రశ్నలు & జవాబులు

**100.** అవాప్త సమస్తకాముడైన పరమాత్మకు కొరతా! ఏమిటది?

**జ.** అవాప్త సమస్తకాముడైన పరమాత్మకు ఆళ్వార్లను పొందలేదనే ఒకే ఒక్క కొఱత ఉండేది.

**101.** ఈ తి.మొ.లో ఆళ్వార్లు ఏ దివ్యదేశ పెరుమాళ్ళకు మఙ్గళాశాసనం చేస్తున్నారు? ఆ దివ్యక్షేత్ర విశేషమేమిటి? పెరుమాళ్ళ, తాయార్ల తిరునామాలేమిటి?

**జ.** ఈ తి.మొ.లో ఆళ్వార్లు తెన్ తిరుప్పేరై దివ్యదేశ పెరుమాళ్ళకు మఙ్గళాశాసనం చేస్తున్నారు. ఆ దివ్యక్షేత్రములో వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరూ వేదసూక్తులను వల్లె వేస్తూ పెరుమాళ్ళను సేవించుకుంటారు. పెరుమాళ్ వారిని చూసేందుకు వీలుగా పెరుమాళ్ల ఆదేశానుసారము గరుడాళ్వార్లు ఓ ప్రక్కకు జరిగి వీత్తిరున్దుక్కోలమ్లో ఉంటారు. పెరుమాళ్ల పేరు "మకరనెడుం కుழைకాదన్" మరియు ఉత్సవవర్రుల తిరునామము "నిగరిల్ ముగిల్ వణ్ణన్" తాయార్ల తిరునామములు శ్రీదేవి, భూదేవి, "కుழைకాదవల్లీ నాచ్చియార్" మరియు "తిరుప్పేఱై నాచ్చియార్"

**102.** 3వ పాశుర వ్యాఖ్యానపరంగా విశేషమేమిటి?

**జ.** ఒకరోజు స్వామి యెమ్బెరుమానార్లు భోజనానంతరం ఆరుబయట పచార్లు చేస్తూ, హఠాత్తుగా వెనుదిరిగి ఆశ్రమము చేరుకున్నారు. అది గమనించిన వారి శిష్యులైన యెమ్బార్లు, "స్వామీ! తిరుమాలిరుంఙ్జోలై పర్వత వైభవమును తెలియజేసే తి.మొ. అనుసంధానం చేస్తున్నారా?" అని ప్రశ్నించారు. దానికి మాయను తిప్పి కొట్టాననే ఆనందంతో వెనుదిరిగానని యెమ్బెరుమానార్లు బదులిచ్చారు. ఇదే యీ పాశుర వ్యాఖ్యానపరమైన విశేషము.



## తి.మొ.(10-8) అవతారిక, తి.మొ.(10-8-1), తి.మొ.(10-8-2), తి.మొ.(10-8-3)

### ప్రశ్నలు & జవాబులు

**103.** మొదటి పాశురంలో "తిరుమాల్" అని ఎన్నిసార్లు అన్నారు? ఎందుకు?

**జ.** ఆళ్వార్లు మొదటి పాశురములో "తిరుమాల్" అని రెండుసార్లు అన్నారు. ఆళ్వార్లు మొదటి పాశురములో మొదటి పాదములో పురుషకార స్వరూపమును చెప్పారు. నాల్గవ పాదములో లక్ష్మీవిశిష్టుడైన నారాయణుని చెప్పారు.

**104.** ఈ పాశురాలలో పరమాత్మ యొక్క ఏ గుణాన్ని కీర్తించారు?

**జ.** ఈ పాశురములలో ఆళ్వార్లు పరమాత్మ అవ్యాజానుగ్రహము (నిర్హేతుక కృప) అనే గుణమును కీర్తించారు.



# తి.మొ.(10-8-4), తి.మొ.(10-8-5), తి.మొ.(10-8-6), తి.మొ.(10-8-7)


## ప్రశ్నలు & జవాబులు

**105.** తిరుప్పేర్ వంటి ఎన్నో దివ్యదేశాలుండగా, వాటిని వదిలి పరమాత్మ ఎక్కడికి వచ్చాడు?

**జ.** తిరుప్పేర్ వంటి ఎన్నో దివ్యదేశాలుండగా, వాటిని వదిలి పరమాత్మ ఆళ్వార్ల హృదయములోనికి వచ్చాడు.

**106.** "అముతముణ్డు" అంటే అర్థం-అంతరార్థం ఏమిటి?

**జ.** "అముతముణ్డు" అంటే "అమృతము ఆరగించితిని" అని సామాన్యార్థము మరియు "భగవద్గుణానుభవమనే అమృతము" అంటే "తిరువాయ్ మొళి" గ్రోలితిని అని అంతరార్థము.




## తి.మొ.(10-8-4), తి.మొ.(10-8-5), తి.మొ.(10-8-6), తి.మొ.(10-8-7)
### ప్రశ్నలు & జవాబులు

**107.** "మేలైతొణ్డుకళిత్తు" అంటే ఏమిటి? విశేషార్థం ఏమిటి?

**జ.** "మేలైతొణ్డుకళిత్తు" అంటే "మేలైన దాస్యమును పొందుట" అని అర్థము. నిత్యవిభూతిలో పరమాత్మ కైంకర్యము చేయుట మరియు లీలావిభూతిలో అతృప్త భగవద్గుణానుభవమును కలిగించే "తిరువాయ్ మొఴి" గానము చెయ్యడమని విశేషార్థము.

**108.** "ఎన్నెంజు" అని ఆళ్వార్లు ఎందుకంటున్నారు?

**జ.** ఆఴ్వార్లు నైచ్యానుసంధానము చేసుకొనుచు, పరమ క్రూరమైన తమ మనస్సులో ఆ పరాత్పరుడు చేరి కొలువై ఉన్నాడని ఆశ్చర్యపడుచు "ఎన్నెంజు" అని అంటున్నారు.



# తి.మొ.(10-8-8), తి.మొ.(10-8-9), తి.మొ.(10-8-10), తి.మొ.(10-8-11)

**ప్రశ్నలు & జవాబులు**

**109.** ఇంకేం కావాలి? అంటున్న పరమాత్మ! ఇంకా కావాలి అంటున్న ఆళ్వార్లు!! ఇంతకీ ఏమి కావాలంటున్నారు?

**జ.** పరమాత్మ నిర్హేతుక కృపతో అనుగ్రహించిన కైంకర్య భాగ్యము ఇంకా కావాలని ఆళ్వార్లు అంటున్నారు.

**110.** "కరుత్తిన్ కణ్ పెరియన్" అంటే ఏమిటి?

**జ.** "కరుత్తిన్ కణ్ పెరియన్" అంటే "గొప్ప గొప్ప భావనలు" అని అర్థము. పరమాత్మ తమను పరమపదము తీసుకువెళ్లాలని, పరమపదవాసు లందరి చేత గొప్పగా సత్కరింపజేయాలని భావిస్తున్నాడని ఆళ్వార్ల భావన.

**111.** ఆళ్వార్లకున్న ______ ఉపాయం కాదు! పరమాత్మ అనుగ్రహించడానికి వారికున్న ______.

**జ.** ఆళ్వార్లకున్న భగవద్రుచి ఉపాయం కాదు ! పరమాత్మ అనుగ్రహించడానికి వారికున్న అర్హత.



# తి.మొ.(10-8-8), తి.మొ.(10-8-9), తి.మొ.(10-8-10), తి.మొ.(10-8-11)

## ప్రశ్నలు & జవాబులు

**112.** ఈ పాశురాలు సేవిస్తే ఏమి లభిస్తుంది?

**జ.** ఈ పాశురములు సేవించిన వారిని నిత్యులు, ముక్తులు తమ ప్రభువులుగా భావిస్తారని ఆళ్వార్లు ఫలశ్రుతిని అనుగ్రహించారు.

**113.** జీవులకు పరమాత్మ పట్ల అద్వేషం, ఆభిముఖ్యం, ఫలప్రాప్తి వరకు కారణం ______.

**జ.** జీవులకు పరమాత్మ పట్ల అద్వేషం, ఆభిముఖ్యం, ఫలప్రాప్తి వరకు కారణం పరమాత్మ "నిర్హేతుకకృప"యే.

**తి.మొ.(10-8) తిరుమాలిరుఞ్జోలై పాశురముల అనుసంధానం -** https://www.youtube.com/watch?v=__9FgqK18Fc&list=PLaXO6I4dXRbmB7qyn8pBFv-JigrpEgBDe&index=1

**తి.మొ.(10-8) తిరుమాలిరుఞ్జోలై పదికం ప్లేలిస్టు -** https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbmB7qyn8pBFv-JigrpEgBDe



*1. శూ జ్* విశుంబు అణి ముగిల్ । తూరియం ముజ* క్కిన ।
ఆజ్* కడల్ అరై తిరై । కై ఎడు త్తాడిన ॥
ఏజ్* పొజి*లుం । వళం ఏందియ ఎన్ అప్పన్ ।
వా జ్* పుగ జ్* నారణన్ । తమరై క్కండు ఉగందే ॥ (2) 3979
2. నారణన్ తమరై క్కండు ఉగందు । నన్నీర్ ముగిల్ ।
పూరణ పొర్కుడం । పూరిత్తదు ఉయర్ విణ్ణిల్ ॥
నీరణి కడల్ గళ్ । నిన్రు ఆర్తన । నెడువరై--
--తోరణం నిరైత్తు । ఎంగుం తొ జు* దనర్ ఉలగే ॥ 3980
3. తొ జు*దనర్ ఉలగర్ గళ్ । తూప నన్ మలర్ మ జై* --
పొ జి* వనర్ । పూమి అన్రు అళంద వన్ । తమర్ మున్నే ॥
ఎ జు* మిన్ ఎన్రిరు మరుంగి ఇశై త్తనర్ । మునివర్ గళ్ ।
వ జి* ఇతు వైకుందర్కు ఎన్రు । వన్దు ఎదిరే ॥ 3981
4. ఎదిర్ ఎదిర్ ఇమై యవర్ । ఇరుప్పిడం వగుత్తనర్ ।
కదిర్ అవర్ అవర్ అవర్ । కైనిరై కాట్టినర్ ॥
అదిర్ కురల్ మురశం గళ్ । అలై కడల్ ముజ* క్కొత్త ।
మదు విరి తు జా*య్ ముడి। మాదవన్ తమర్కే ॥ 3982
5. మాదవన్ తమర్ ఎన్రు । వాశలిల్ వానవర్ ।
పోదుమిన్ ఎమదు ఇడం । పుగుదుగ ఎన్రలుం ॥
కీదంగళ్ పాడినర్ । కిన్నరర్ గరుడర్ గళ్ ।
వేదనల్ వాయవర్ । వేళ్వియుళ్ మడుత్తే ॥ 3983
6. వేళ్వియుళ్ మడుత్తలం । విరై కమజ్* నరుం పుగై ।
కాళంగళ్ వలంబురి । కలందు ఎంగుం ఇశై త్తనర్ ॥
ఆణ్ మింగళ్ వానగం । ఆజి*యాన్ తమర్ ఎన్రు ।
వాళొణ్ గణ్ మడందైయర్ । వాజ్* త్తినర్ మగి జ్ ం* దే ॥ 3984
7. మడం దైయర్ వా జ్* త్తలుం । మరు దరుం వశు క్కళుం ।
తొడరుందు ఎంగుం । తోత్తిరం శొల్లినర్ ॥ తొడు కడల్ --
-- కిడంద ఎం కేశవన్ । కిళరొళి మణి ముడి ।
కుడందై ఎన్ కోవలన్ । కుడి యడి యార్కే ॥ 3985
8. కుడి యడి యార్ ఇవర్ । గోవిందన్ తనక్కు ఎన్రు ।
ముడి యుడై వానవర్ । మురై మురై ఎదిర్ కొళ్ళ ॥
కొడి యణి నెడు మదిల్ । గోపురం కురుగి నర్ ।
వడి ఉడై మాదవన్ । వైగుందం పుగవే ॥ 3986
9. వైగుందం పుగు దలుం । వాశలిల్ వానవర్ ।
వైగుందం తమర్ ఎమర్ । ఎమదిడం పుగుదెన్రు ॥
వైగుందత్తు అమరరుం । మునివరుం వియందనర్ ।
వైగుందం పుగు వదు । మణ్ణవర్ విదియే ॥ 3987
10. విది వగై పుగుంద నర్ ఎన్రు । నల్ వేదియర్ ।
పదియినిల్ పాంగినిల్ । పాదంగళ్ క జు* వినర్ ॥
నిదియు నర్ చుణ్ణముం । నిరై కుడ విళక్కముం ।
మది ముగ మడందై యర్ । ఏందినర్ వందే ॥ 3988

*11. వందవర్ ఎదిర్ కొళ్ళ । మామణి మండపత్తు ।
అందమిల్ పేర్ ఇన్బత్తు । అడియర్ ఓడు ఇరుందమై ॥
కొందలర్ పొ జి* ల్ । కురుగూర్ శడగోపన్ । శొల్ --
--శందంగళ్ ఆయిరత్తు । ఇవై వల్లార్ మునివరే ॥ (2) 3989

# తి.మొ.(10-9) శూழ్విశుమ్బ పాశురాలు

## తి.మొ.(10-9) అవతారిక, తి.మొ.(10-9-1), తి.మొ.(10-9-2), తి.మొ.(10-9-3)

### ప్రశ్నలు & జవాబులు

**114.** ఆళ్వార్ల యొక్క ______ కారణంగా పరమాత్మ తమకు దర్శింప చేసిన అర్చిరాదిమార్గ గమనాన్ని, పరమపద వైభవాన్ని ఈ తి.మొ.లో సాయించారు.


**జ.** ఆళ్వార్లు యొక్క "పరజ్ఞానము" కారణముగా పరమాత్మ తమకు దర్శింప చేసిన అర్చిరాదిమార్గ గమనాన్ని, పరమపద వైభవాన్ని ఈ తి.మొ.లో సాయించారు.

**115.** అర్చిరాది మార్గంలో ముక్తాత్మ దాటే 12లోకాల పేర్లు వ్రాయండి.

**జ.** అర్చిరాది మార్గంలో ముక్తాత్మ దాటే 12 లోకములు. అవి: ౦౧: అర్చిలోకము; ౦౨: దినలోకము; ౦౩: పూర్వ(శుక్ల)పక్షలోకము; ౦౪: మాసలోకము; ౦౫: ఉత్తరాయణలోకము; ౦౬: సంవత్సరలోకము; ౦౭: సూర్యలోకము; ౦౮: చంద్రలోకము; ౦౯: విద్యుల్లోకము; ౧౦: వరుణలోకము; ౧౧: ఇంద్రలోకము; ౧౨: బ్రహ్మలోకము.

**116.** పరమార్థ శ్లోక ద్వయము (వరదగురు ముక్తక శ్లోకాలు) అనుగ్రహించినది ఎవరు?

**జ.** పరమార్థ శ్లోక ద్వయము (వరదగురు ముక్తక శ్లోకాలు) స్వామి శ్రీవాత్స వరదాచార్యులు (నడాదూర్ అమ్మాళ్) అనుగ్రహించారు.



# తి.మొ.(10-9) అవతారిక, తి.మొ.(10-9-1), తి.మొ.(10-9-2), తి.మొ.(10-9-3)

## ప్రశ్నలు & జవాబులు

**117.** ______ మేఘములు ఎత్తైన ఆకాశం మీద పూర్ణకుంభాల వలె చేరి ఉన్నాయి.

**జ.** పుష్కలావర్తక మేఘములు ఎత్తైన ఆకాశం మీద పూర్ణకుంభాల వలె చేరి ఉన్నాయి.

**118.** సప్త ద్వీపాలు, సప్త మేఘాలు, సప్త సముద్రాలు, సప్త కులాచలములు వ్రాయండి.

**జ.** సప్త ద్వీపములు: ౦౧: జంబూ ద్వీపము; ౦౨: ప్లక్ష ద్వీపము; ౦3: శాల్మల ద్వీపము; ౦౪: కుశ ద్వీపము; ౦౫: క్రౌంచ ద్వీపము; ౦౬: శాఖ ద్వీపము; ౦౭: పుష్కర ద్వీపము.

సప్త మేఘులు: ౦౧: పుష్కలావర్తక మేఘము; ౦౨: మధు మేఘము; ౦3: వాయు మేఘము; ౦౪: రాజమేఘము; ౦౫: బ్రాహ్మణజాతి మేఘము; ౦౬: క్షత్రియజాతి మేఘము; ౦౭: కృష్ణ మేఘము (నీల మేఘము).

సప్త సముద్రములు: ౦౧: లవణ (ఉప్పు) సముద్రము; ౦౨: ఇక్షు (చెఱకు) సముద్రము; ౦3: సురా (మద్యం / కల్లు) సముద్రము; ౦౪: సర్పి (ఘృతం / నెయ్యి) సముద్రము; ౦౫: క్షీర (పాల) సముద్రము; ౦౬: దధి (పెరుగు) సముద్రము; ౦౭: నీటి (మంచి నీటి) సముద్రము.

సప్త కులాచలములు: ౦౧: క్రౌఞ్చాచలము; ౦౨: వామనాచలము; ౦3: అన్ధకాచలము; ౦౪: దివావృతాచలము; ౦౫: ద్వివిధాచలము; ౦౬: పుణ్డలీకాచలము; ౦౭: దుందుభిస్వనాచలము.



## తి.మొ.(10-9-4), తి.మొ.(10-9-5), తి.మొ.(10-9-6), తి.మొ.(10-9-7)

### ప్రశ్నలు & జవాబులు

**119.** భాగవతులు పరమపదించాక ఎటువంటి సత్కారాలు పొందుతారని ఆళ్వార్లు చెప్పారు?

**జ.** భాగవతులు పరమపదించిన తరువాత అర్చిరాదిమార్గము గుండా ప్రయాణము చేస్తారు. పరమపదవాసులు వారిని స్వాగతించి వసతి గృహముల నేర్పాటు చేసి సమర్పిస్తారు. ఆదిత్యాది దేవతలు దక్షిణావర్త శంఖస్వనములు, భేరీమృదంగకాహళాది మంగళవాద్య ఘోషల నడుమ తమ శ్రీహస్తములతో స్వాగతించి, గరుడ కిన్నర కింపురుషాదులు నృత్య గానాదులు చేయుచుండగా తమ అధికారములను స్వీకరించమని ప్రార్థిస్తారు. మునులందరు తమ తమ యాగ ఫలములను ముక్తాత్మకు ధారవోసి వారి వారి లోకములలో స్థిరముగా వసియించమని ప్రార్థిస్తారు. ఆదిత్యాది దేవతల భార్యలు ముక్తాత్ముని చల్లని చూపులతో మంగళాశాసనములు చేస్తుండగా, మరుద్గణములు మరియు అష్ట వసువులు వేనోళ్ల కొనియాడుతుంటారని ఆఝ్వార్లు చెప్పారు.

**120.** వైష్ణవులు ఈలోకంలో అవమానపడినా, ______ సత్కారాలు పొందుతారు.

**జ.** వైష్ణవులు ఈలోకములో అవమానపడినా, పరమపదమున సత్కారములు పొందుతారు.

**121.** నేటి వ్యాఖ్యానంలో విష్ణుసంబంధం యొక్క వైభవాన్ని స్వామి ______ అనే పూర్వాచార్యుల ద్వారా తెలుస్తుంది.

**జ.** నేటి వ్యాఖ్యానంలో విష్ణుసంబంధం యొక్క వైభవాన్ని స్వామి "మిలకాఝ్వాన్" విషయపరంగా స్వామి "నమ్బిళ్ళై" అనే పూర్వాచార్యుల ద్వారా తెలుస్తుంది.



## తి.మొ.(10-9-4), తి.మొ.(10-9-5), తి.మొ.(10-9-6), తి.మొ.(10-9-7)

### ప్రశ్నలు & జవాబులు

**122.** పంచఉపనిషణ్మయ దివ్య తిరుమేని అంటే ఏమిటి?

**జ.** "పరమేష్ఠి, పుమాన్, విశ్వ, నివృత్తి, సర్వ"లతో నిర్మితమైన మేనును పంచఉపనిషణ్మయ దివ్య తిరుమేని అంటారు.

**123.** "మడన్దైయర్" అనుట ద్వారా ఎవరి గురించి చెప్పారు?

**జ.** "మడన్దైయర్" అనుట ద్వారా అర్చిరాదిమార్గములో వివిధ లోకముల అధిదేవతల భార్యల గురించి చెప్పారు. ప్రకాశవంతమైన చూపులుగల యీ స్త్రీలు ముక్తాత్మకు మంగళాశాసనములు చేస్తుంటారని ఆళ్వార్లు చెబుతున్నారు.

**124.** "ఇమైయవర్" అంటే ఏమిటి ?

**జ.** "ఇమైయవర్" అంటే "అనిమిషులు = నిత్యసూరులు" అని అర్థము.

**125.** 7వ పాశురంలో ______ దివ్యదేశం గురించి ప్రస్తావించారు.

**జ.** 7వ పాశురములో "తిరుక్కుడన్దై" (కుమ్భకోణము) దివ్యదేశము గురించి ప్రస్తావించారు.



# తి.మొ.(10-9-8), తి.మొ.(10-9-9), తి.మొ.(10-9-10), తి.మొ.(10-9-11)

## ప్రశ్నలు & జవాబులు

**126.** పరమపదం చేరుకున్నాక ఏమి జరుగుతుంది?

**జ.** ముక్తాత్మ పరమ పదము చేరుకున్న తరువాత విష్వక్సేనులవారు, "ఈ ముక్త పురుషులు శ్రియఃపతి దాసులు" అని భావించి, కొనియాడి, పరమానందముతో వారి పాదములను కడిగి, ఆ పాద తీర్థమును తమ తలపై ప్రోక్షించుకొని, ధర్మపత్నియైన సూత్రవతీదేవి తలపై ప్రోక్షించి, తమచేతి వేత్ర దండమును వారి కొసగి, వారి అధికారములను వీరి కిచ్చి సత్కరిస్తారు. అంతేగాక స్వామి తిరువడిని సమర్పిస్తారు. తదనంతరము చంద్రముఖులైన దేవతాస్త్రీలు ముక్తాత్మకు తిరుమణి, శ్రీచూర్ణప్రసాదమును, చందనాదులను సమర్పించి, మంగళ దీపములతో మరియు పూర్ణకుంభములతో స్వాగతించుతారు.

**127.** పరమాత్మ కిరీటానికి, నిత్యసూరుల కిరీటానికి వ్యత్యాసమేమిటి?

**జ.** పరమాత్మ కిరీటము స్వామిత్వాన్ని సూచించే కిరీటము నిత్యసూరుల కిరీటము దాసత్వాన్ని సూచించే కిరీటము. స్వామి జీవుల రక్షణార్థమై కిరీటధారణ చేస్తే నిత్యులు పరమాత్మ కైంకర్యార్థమై దాస్యకిరీటధారులై ఉంటారు.

**128.** మునులు అనగా ______ వలె నిత్యభగవద్గుణానుభవంలో గడిపేవారు, నిత్యులు అనగా ______ వలె నిత్యకైంకర్యంలో అన్వయించేవారు.

**జ.** మునులు అనగా "భరతుని"వలె నిత్యభగవద్గుణానుభవములో గడిపేవారు, నిత్యులు అనగా "లక్ష్మణుని"వలె నిత్యకైంకర్యములో అన్వయించేవారు.



## తి.మొ.(10-9-8), తి.మొ.(10-9-9), తి.మొ.(10-9-10), తి.మొ.(10-9-11)

**ప్రశ్నలు & జవాబులు**

**129.** నిత్యసూరుల కంటే గొప్ప వారెవరు?

**జ.** త్రిగుణాత్మకమైన లీలావిభూతిలో ఉంటూ అనన్యప్రయోజనులై భగవద్గుణానుభవము పొందిన ముక్త పురుషులు నిత్య సూరుల కంటే గొప్పవారు.

**130.** "ఎమదిడమ్" అనుట ద్వారా నిత్యసూరులు ముక్తాత్మకు ఏమి సమర్పిద్దామని సంకల్పించారు?

**జ.** "ఎమదిడమ్" అనుట ద్వారా నిత్యసూరులు ముక్తాత్మకు తమ స్థానమును అనగా నిత్యము తాము నిర్వహించుకొను కైంకర్య భాగ్యమును సమర్పిద్దామని సంకల్పించారు.

**131.** ఈ "శూళ్విశుమ్బు" పాశురాలు సేవిస్తే కలుగు ఫలమేమిటి?

**జ.** ఈ "శూళ్విశుమ్బు" పాశురములు సేవించు వారు నిత్యమాన భగవద్గుణానుభవమున మునిగి ఉంటారు.

**తి.మొ.(10-9) శూళ్విశుమ్బు పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=3A340W90wZo&list=PLaXO6I4dXRbmF0FpRumxGaILGShus0p1W&index=1
**తి.మొ.(10-9) శూళ్విశుమ్బు పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbmF0FpRumxGaILGShus0p1W



*1. మునియే నాన్ముగనే । ముక్కణ్ణప్పా । ఎన్ పొల్లా
క్కనివాయ్ । తామరైకణ్ కరుమాణిక్కమే ఎన్ కళ్వా ॥
తనియే నారు యిరే । ఎన్ తలై మిశై యాయ్ వందిట్టు।
ఇనినాన్ పోగలొట్టేన్ । ఒన్రుం మాయం శెయ్యేల్ ఎన్నైయే ॥

2. మాయం శెయ్యేల్ ఎన్నై । ఉన్ తిరుమార్వత్తు మాలై నంగై।
వాశం శెయ్ పూంగుజ* లాళ్ । తిరు ఆణై నిన్నాణై కండాయ్ ॥
నేశం శెయిదు ఉన్నోడెన్నై । ఉయిర్ వేరన్రి ఒన్రాగవే ।
కూశం శెయ్యాదు కొండాయ్ । ఎన్నైక్కూవి క్కొళ్ళాయ్ వందందో ॥

3. కూవిక్కొళ్ళాయ్ వందందో । ఎన్ పొల్లా క్కరు మాణిక్కమే ।
ఆవిక్కోర్ పర్టు క్కొంబు । నిన్నలాల్ అరి గిన్రిల్ ఏన్ యాన్ ॥
మేవి త్తొజుం* పిరమన్ శివన్ । ఇందిర నాదిక్కెల్లాం ।
నావి క్కమల ముదల్ కిజం*గే । ఉంబ రందదువే ॥

4. ఉంబరం తణ్ పాజే*యో । అదనుళ్ మిశై నీయేయో ।
అంబర నర్చోది । అదనుళ్ పిరమ నరన్ నీ ॥
ఉంబరుం యాదవరుం పడైత్త । మునివ నవన్ నీ ।
ఎం పరం శాదిక్కలుర్టు । ఎన్నై ప్పోర విట్టిట్టాయే ॥

5. పోర విట్టి ట్టెన్నై । నీ పురం పోక్క లుర్టాల్ । పిన్నై యాన్
ఆరై కొండ ఎత్తై అందో । ఎనదెన్బ దెన్ యా నెన్బ దెన్ ॥
తీర ఇరుంబుండ । నీరదుపోల । ఎన్నారు ఇరై
ఆరప్పరుగ । ఎనక్కారా అముదా నాయే ॥

6. ఎనక్కారా అముదాయ్ । ఎనదావియై ఇన్ను యిరై ।
మనక్కారామై మన్ని ఉండిట్టాయ్ । ఇని ఉండు ఒజి*యాయ్ ॥
పునక్కాయా నిరత్త । పుండరీక క్కణ్ శెంగనివాయ్ ।
3990 ఉనక్కు ఏర్కుం కోల మలర్ పావైక్కు అన్బా । ఎన్ నంబేయో ॥

*7. కోల మలర్ పావైక్కు అన్బాగియ । ఎన్ అంబేయో ।
నీలవరై ఇరండు పిరై కవ్వి । నిమిర్ ంద దొప్ప ॥
కోలవ రాగ మొన్రాయ్ । నిలం కోట్టిడై కొండ ఎందాయ్ ।
నీల క్కడల్ కడైందాయ్ । ఉన్నై పెర్టు ఇని ప్పోక్కువనో ॥ (2)

8. పెర్టిని పోక్కువనో । ఉన్నై ఎన్ తని ప్పేరు ఇరై ।
ఉర్ట ఇరు వినైయాయ్ । ఉయిరాయ్ ప్పయనాయ్ అవై యాయ్ ॥
ముర్ట ఇమ్మూ ఉలగుం । పెరుం తూరాయ్ తూర్టిల్ పుక్కు ॥
ముర్ట క్కరందు ఒళిత్తాయ్ । ఎన్ ముదల్ తని విత్తేయో ॥

9. ముదల్ తని విత్తేయో । ముజు* మూ ఉలగా దిక్కెల్లాం ।
ముదల్ తని ఉన్నై ఉన్నై । ఎనై నాల్ వందు కూడువన్ నాన్ ॥
ముదల్ తని అంగు మింగుం । ముజు* ముర్టురు వాజ్* పాజా*య్ ।
ముదల్ తని శూజ్ ం*దు అగన్రాజ్ ం*ద ఉయరంద । ముడివి లీయో ॥

*10. శూజ్ ం*ద అగన్రాజ్ ం*ద ఉయర్ ంద । ముడివిల్ పెరుం పాజే*యో ।
శూజ్ ం*ద అదనిల్ పెరియ । పర నన్ మలర్ చోదీయో ॥
శూజ్ ం*ద అదనిల్ పెరియ । శుడర్ జ్ఞాన వింబ మేయో ।
శూజ్ ం*ద అదనిల్ పెరియ । ఎన్ అవావర శూజ్ ం* దాయే ॥ (2)

*11. అవావర చ్చూజ్* । అరియై అయనై అరనై అలర్ట్రి ।
అవా వర్ట్రు వీడు పెర్ట్రి । కురుగూర్ చడగోపన్ శొన్న ॥
అవా విలందాది గళాల్ । ఇవై ఆయిరముం । ముడింద-
అవా విలందాది ఇప్పత్తరిందార్ । పిరందార్ ఉయరందే ॥ (2) 4000

# తి.మొ.(10-10) మునియే పాశురాలు

# [తి.మొ.(10-10) అవతారిక, తి.మొ.(10-10-1)]

## ప్రశ్నలు & జవాబులు

**132.** సృష్టి, స్థితి, సంహారాలు చేసేది ఎవరు?

**జ.** సృష్టి, స్థితి, సంహారములు చేయునది సర్వేశ్వరుడును - పరబ్రహ్మయును ఐన ఆ శ్రీమన్నారాయణుడు.

**133.** "మునియే" అంటే ఏమిటి? ఎందుకు ఇలా సంభోదిస్తున్నారు ఆళ్వార్లు?

**జ.** మునియే" అంటే "మననశీలుడు లేదా సంకల్పశీలుడు" అని అర్థము. పరమాత్మ సృష్ట్యాదిలో తనలో చేరి వున్న సమస్త జీవరాశిని ప్రకటితము చేస్తాడు. అలా ప్రకటితము చేసిన సృష్టిని వృద్ధి చెందే విధముగా ఆదరిస్తాడు. అలా వృద్ధి చెందుతున్న సమస్తమును మరల తనలో లయం చేసుకుంటాడు. ఈ సృష్టి స్థితి లయముల నన్నింటిని పరమాత్మ కేవలము తన సంకల్ప మాత్రము చేతనే చేస్తుంటాడు కనుక పరమాత్మను ఆళ్వార్లు "మునియే" అని సంభోదిస్తున్నారు.

**134.** "ముక్కణ్ణప్పా" అంటూ అప్పా అని ఎందుకు సంభోదిస్తున్నారు?

**జ.** సృష్టించుట కన్నను లయము చేయుటయే మహోపకారముగా భావించిన ఆళ్వార్లు పరమాత్మను "ముక్కణ్ణప్పా" అంటూ "అప్పా" అని సంభోదిస్తున్నారు.




తి.మొ.(10-10) మునియే అవతారిక: "తమకు లభించిన పరమపదానుభవం మానసికమని తెలుసుకున్న తర్వాత ఖిన్నులైన స్వామి నమ్మాళ్వార్లు దానిని ప్రత్యక్షంగా అనుభవింపగోరి, పరమాత్మ విశ్లేషం ఇక లేశమాత్రమైనా భరించలేక, మిక్కిలి ఆర్తితో ఉండగా సర్వేశ్వరుడు పిరాట్టి సమేతంగా గరుడవాహనారూఢుడై వేంచేసి సేవ సాయించి, ఆళ్వార్ల ఆర్తి తీరేలా పరమపదమునకు తోడ్కొని నిరతిశయ ఆనందాన్ని కృప చేసిన విధమును తెలిపి ఈ 'మునియే' పాశురాలతో తిరువాయ్మొళ్ళి దివ్యప్రబంధమును పూర్తి చేస్తున్నారు"
తి.మొ.(10-10-1)పాశురంలో "(సంకల్ప మాత్రంగా సృష్టి చేసే) మననశీలుడా! చతుర్ముఖునికి మరియు సంహారం చేసే ఉపకారకుడైన త్రినేత్రునికి అంతర్యామియైనవాడా! మధురాధరము, తామరలను పోలిన తిరునేత్రములుతో ప్రాకృతమైన అందంలేని నా అప్రాకృత రత్నమా! ఒంటరివాడనైన నా పూర్ణప్రాణమా! (నీ శ్రీచరణములు) నా శిరస్సుపై వేంచేసిన పిమ్మట ఇక నేను నిన్ను ఎడబాయలేను కనుక నన్నేవిధంగానూ మాయ చేయకు సుమా!" అంటూ విరహవేదనను అనుభవిస్తున్న ఆళ్వార్లు స్వామిని ప్రార్థిస్తున్నారు.




తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం




*1. మునియే నాన్ముగనే। ముక్కణ్ణప్పా। ఎన్పొల్లా
క్కనివాయ్। తామరైక్కణ్ కరుమాణిక్కమే ఎన్కళ్వా।
తనియేనారుయిరే। ఎన్తలై మిశైయాయ్ వన్దిట్టు।
ఇనినాన్ పోగలొట్టేన్। ఒన్ఱుమ్ మాయఞ్జెయ్యేలన్నైయే॥

# తి.మొ.(10-10) అవతారిక, తి.మొ.(10-10-1)

## ప్రశ్నలు & జవాబులు

**135.** పరమాత్మ అసలెందుకు జీవులను సంహరిస్తాడు?

**జ.** పరమాత్మ తాను సృష్టించిన జీవ కోటి అక్రమ మార్గములో ప్రయాణము కొనసాగించితే, వారిని సక్రమమైన మార్గములో పెట్టవలెననే సత్సంకల్పముతో మరల జన్మనివ్వడానికై సంహరిస్తాడు.

**136.** "ఒన్ఱుమ్ మాయమ్ శెయ్యేల్" అనుట ద్వారా ఏమి మాయలు చెయ్యవద్దని అంటున్నారు?

**జ.** ఆళ్వార్లు "ఒన్ఱుమ్ మాయమ్ శెయ్యేల్" అనుట ద్వారా మాయలు చెయ్యవద్దని అంటున్నారు. పరమాత్మ ఆళ్వార్లకు తన గుణానుభవమును కలిగించి, మానసిక దర్శన మొసగి, పరమ పదమును కూడా దర్శింపజేసి, తనకోసమే తపించు విధముగా జేసి విడచి పెట్టాడు. ఆళ్వార్లు పరమాత్మను సంబోధించుచు ఇకపై పరమపదమివ్వకుండా మాయలు చెయ్యవద్దని ప్రార్ధిస్తున్నారు.




తి.మొ.(10-10) మునియే అవతారిక: "తమకు లభించిన పరమపదానుభవం మానసికమని తెలుసుకున్న తర్వాత ఖిన్నులైన స్వామి నమ్మాళ్వార్లు దానిని ప్రత్యక్షంగా అనుభవింపగోరి, పరమాత్మ విశ్లేషం ఇక లేశమాత్రమైనా భరించలేక, మిక్కిలి ఆర్తితో ఉండగా సర్వేశ్వరుడు పిరాట్టి సమేతంగా గరుడవాహనారూఢుడై వేంచేసి సేవ సాయించి, ఆళ్వార్ల ఆర్తి తీరేలా పరమపదమునకు తోడ్కొని నిరతిశయ ఆనందాన్ని కృప చేసిన విధమును తెలిపి ఈ 'మునియే' పాశురాలతో తిరువాయ్మొళ్ళి దివ్యప్రబంధమును పూర్తి చేస్తున్నారు"
తి.మొ.(10-10-1)పాశురంలో "(సంకల్ప మాత్రంగా సృష్టి చేసే) మననశీలుడా! చతుర్ముఖునికి మరియు సంహారం చేసే ఉపకారకుడైన త్రినేత్రునికి అంతర్యామియైనవాడా! మధురాధరము, తామరలను పోలిన తిరునేత్రములుతో ప్రాకృతమైన అందంలేని నా అప్రాకృత రత్నమా! ఒంటరివాడనైన నా పూర్ణప్రాణమా! (నీ శ్రీచరణములు) నా శిరస్సుపై వేంచేసిన పిమ్మట ఇక నేను నిన్ను ఎడబాయలేను కనుక నన్నేవిధంగానూ మాయ చేయకు సుమా!" అంటూ విరహవేదనను అనుభవిస్తున్న ఆళ్వార్లు స్వామిని ప్రార్థిస్తున్నారు.







*1. మునియే నాన్ముగనే। ముక్కణ్ణప్పా। ఎన్పొల్లా
క్కనివాయ్। తామరైక్కణ్ కరుమాణిక్కమే ఎన్కళ్వా।
తనియేనారుయిరే। ఎన్తలై మిశైయాయ్ వన్దిట్టు।
ఇనినాన్ పోగలొట్టేన్। ఒన్ఱుమ్ మాయఞ్జెయ్యేలెన్నైయే॥

# తి.మొ.(10-10-2), తి.మొ.(10-10-3), తి.మొ.(10-10-4), తి.మొ.(10-10-5)

## ప్రశ్నలు & జవాబులు

**137.** లక్ష్మీదేవి కంటే ఎక్కువగా స్వామి ఎవరిని ప్రేమిస్తున్నాడు ? ఏ పాశురపదంతో తెలుస్తుంది?

**జ.** లక్ష్మీదేవి కంటే ఎక్కువగా స్వామి ఆళ్వార్లను ప్రేమిస్తున్నాడు. "ఉయిర్ వేట్కై ఒన్నాగవే" అన్న పాశురపదము ద్వారా తెలుస్తుంది.

**138.** ఆళ్వార్లు పరమపదం కావాలని కోరవచ్చునా?

**జ.** ఆళ్వార్లకు తాము పరతంత్రులమని తెలిసినను పరమాత్మ లేనిదే తాము ఉండలేని స్థితిలో ఉన్న కారణమున పరమపదం కావాలని కోరుతున్నారు. పరమాత్మ తనకు ఆళ్వార్లకు మధ్య భేదమే లేనంతగా ఆళ్వార్లతో స్నేహము చేసి కలిసిపోయాడు. కావున ఆళ్వార్లు పరమపదము కావాలని కోరవచ్చును.

**139.** "తిరవిరుమ్బుణ్ణ నీరతుపోల" అంటే రెండు రకాల అర్థాలు వ్రాయండి.

**జ.** "తిరవిరుమ్బుణ్ణ నీరతుపోల" అన్న పద బంధానికి రెండు రకాల అర్థములు చెప్పుకొనవచ్చును. తీవ్ర స్థాయిలో తపించిన లోహము నీటి నంతటినీ పీల్చివేసినట్లు ౦౧: ఆళ్వార్లు తమ తాపము తీరేటట్లు పరమాత్మ కల్యాణ గుణములను అనుభవించారు. ౦౨: పరమాత్మ తన తాపము తీరునట్లు ఆళ్వార్ల ఆత్మను అనుభవించాడు.



# తి.మొ.(10-10-2), తి.మొ.(10-10-3), తి.మొ.(10-10-4), తి.మొ.(10-10-5)

## ప్రశ్నలు & జవాబులు

**140.** ఆళ్వార్లు ఎవరి మీద ఒట్టు పెడుతున్నారు? పాశురపదములు వ్రాయండి.

**జ.** ఆళ్వార్లు శ్రీలక్ష్మీనారాయణుల మీద ఒట్టు పెడుతున్నారు. ఈ విషయము "ఉన్ తిరుమార్వత్తు మాలై నఙ్గై। వాశల్ శెయ్ పూఙ్కుళలాళ్ । తిరువాణై నిన్ ఆణై ।" అన్న పాశురపదముల ద్వారా తెలుస్తుంది.

**141.** సర్వనిర్వాహకుడు స్వామి అని ఆళ్వార్లు ______ పాశురం ద్వారా తెలిపారు.

**జ.** సర్వనిర్వాహకుడు స్వామి అని ఆళ్వార్లు 4వ పాశురము ద్వారా తెలిపారు.



# తి.మొ.(10-10-6), తి.మొ.(10-10-7), తి.మొ.(10-10-8), తి.మొ.(10-10-9), తి.మొ.(10-10-10), తి.మొ.(10-10-11)

## ప్రశ్నలు & జవాబులు

**142.** ఆళ్వార్ల ఆర్తి తీరేలా భగవానుడు వేంచేసి వారిని అనుగ్రహించారా? ఏమి జరిగింది?!


**జ.** ఆళ్వార్ల ఆర్తి తీరేలా భగవానుడు గరుడారూఢుడై సపరివార సమేతముగా వేంచేసి వారిని అనుగ్రహించారు. ఆళ్వార్లు కోరుకున్న విధముగా వారిని పరమపదమునకు గొనిపోయి నిత్యసూరులతో సమానముగా కైంకర్య భాగ్యము ననుగ్రహించారు.

**143.** ఆళ్వార్లు ఎందుకని "ఎనతుయిర్" అంటూ తమ ఆత్మను భోగ్యమయినది అంటున్నారు?

**జ.** ఆళ్వార్లు పరమాత్మకు ప్రీతికరమైనది కావున తమ ఆత్మను "ఎనతుయిర్" అంటూ భోగ్యమయినదని అంటున్నారు. లేక తమ నైచ్యాన్ని అనుసంధిస్తూ, తమ ఆత్మ నీచమైనదనే భావంతో వ్యతిరేకలక్షణంతో భోగ్యమయినదని చెబుతున్నారని కూడా చెప్పవచ్చు.

**144.** ______ పాశురాన్ని ద్వయమంత్రంతో సమానంగా భావించి మన పూర్వాచార్యులు నిత్యం అనుసంధించేవారు.

**జ.** 7వ పాశురమైన "కోల మలర్ పావైక్కన్భాగియ ।" అనే పాశురమును ద్వయమంత్రంతో సమానంగా భావించి మన పూర్వాచార్యులు నిత్యం అనుసంధించేవారు.









## తి.మొ.(10-10-6), తి.మొ.(10-10-7), తి.మొ.(10-10-8), తి.మొ.(10-10-9), తి.మొ.(10-10-10), తి.మొ.(10-10-11)

### ప్రశ్నలు & జవాబులు

**145.** స్వామి ______ తమ అంత్యకాలంలో స్వామి ______కు పైన ఉటంకించిన పాశుర వైభవం చెప్పేవారట.

**జ.** స్వామి "పరాశరభట్టర్" తమ అంత్యకాలంలో స్వామి "నఞ్జీయర్" కు పైన ఉటంకించిన పాశుర వైభవము చెప్పేవారట.

**146.** "మూవులకు" అనుట ద్వారా ఏమి చెప్తున్నారు?

**జ.** "మూవులకు" అనుట ద్వారా కృతక, కృతాకృతక మరియు అకృతక అనే మూడు లోకములను గూర్చి చెప్తున్నారు.



## తి.మొ.(10-10-6), తి.మొ.(10-10-7), తి.మొ.(10-10-8), తి.మొ.(10-10-9), తి.మొ.(10-10-10), తి.మొ.(10-10-11)

## ప్రశ్నలు & జవాబులు

**147.** "ముదల్ తని విత్తేయో" అనుట ద్వారా ఏమి తెలుస్తుంది?

**జ.** "ముదల్ తని విత్తేయో" అనుట ద్వారా పరమాత్మే "అన్నింటికినీ మూలాధారమైన వాడు" అని తెలుస్తుంది. "ముదల్" (మొదటిది) అనుట ద్వారా నిమిత్తకారణం, "తని" అనుట ద్వారా సహకారికారణం, "విత్తు" (విత్తనము) అనుట ద్వారా ఉపాదానకారణం, "ఆయ్" అనుట ద్వారా ఈ మూడు కారణాలు పరమాత్మయే అయి ఉన్నాడు అని తెలుస్తుంది.

**148.** ఈ "మునియే" పాశురాలు సేవించిన వారికి ఏమి ఫలం లభిస్తుంది?

**జ.** ఆళ్వార్లు ఈ "మునియే" పాశురములు సేవించిన వారికి "పరమ భక్తి ఉద్భవిస్తుంది" అని మరియు పది పాశురములు అధ్యయనం చేయువారు ఈ సంసారంలో పుట్టినప్పటికీ, నిత్యసూరులతో సమానమై ఉత్తములవుతారు అని ఫలశ్రుతి ననుగ్రహించారు.

**తి.మొ.(10-10) మునియే పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=6-olpyYO6Ow&list=PLaXO6I4dXRbmqLDKNwt_g3GO3bFrR6HJY&index=1

**తి.మొ.(10-10) మునియే పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbmqLDKNwt_g3GO3bFrR6HJY



# తిరువాయ్మొళి (భగవద్విషయం) సింహావలోకనమ్

## ప్రశ్నలు & జవాబులు

**1.** తి.మొ. దివ్యప్రబంధం వినడానికే పెరుమాళ్ళు పిరాట్టి సమేతంగా వేంచేసి ఉన్న దివ్యదేశమేది?
**జ.** తి.మొ. దివ్యప్రబంధం వినడానికే పెరుమాళ్ళు పిరాట్టి సమేతంగా వేంచేసి ఉన్న దివ్యదేశము పేరు "తిరువాఱన్ విళై"

**2.** లుప్తమైన తి.మొ. దివ్యప్రబంధం తిరిగి మనకి లభ్యమవడానికి కారణమైన పాశురాలేవి?
**జ.** లుప్తమైన తి.మొ. దివ్యప్రబంధం తిరిగి మనకి లభ్యమవడానికి కారణమైన పాశురములు తి.మొ.(5-8) "ఆరావముదే".

**3.** తి.మొ. దివ్యప్రబంధానికి వ్యాఖ్యానాలు అవతరించడానికి కారణమైన పాశురమేది?
**జ.** తి.మొ. దివ్యప్రబంధానికి వ్యాఖ్యానాలు అవతరించడానికి కారణమైన పాశురము (2-4-1) "ఆడియాడి అకమ్ కరైన్దు... "

**4.** తిరువారాధనలో ఆరగింపు సమయంలో సేవించవచ్చని స్వామి పరాశర భట్టరువారు అనుగ్రహించిన పాశురమేది?
**జ.** తిరువారాధనలో ఆరగింపు సమయంలో సేవించవచ్చని స్వామి పరాశర భట్టరువారు అనుగ్రహించిన పాశురము తి.మొ.(6-10-7) "అడియేన్ మేవి అమర్ గిన్ఱ అముదే..."

**5.** మన అనారోగ్యానికి పరమాత్మయే మందు అనే పాశురమేది?
**జ.** మన అనారోగ్యానికి పరమాత్మయే మందు అనే పాశురము తి.మొ.(1-7-2)"వైప్పాం మరున్దామ్..."

**6.** మిక్కుటమైన ఆర్తితో ఉన్న ఆళ్వార్లకు మృతసంజీవని వలె పని చేసిన పాశురమేది?
**జ.** మిక్కుటమైన ఆర్తితో ఉన్న ఆళ్వార్లకు తి.మొ.(4-6-10)పాశురంలో "వణ్ తువరాపతి మన్ననై..." అనగానే మృత సంజీవని వలె పని చేసి ఆళ్వార్లు తెలివినొందారు.

**7.** ప్రదక్షిణ గురించి చెప్పే పాశురాలేవి?
**జ.** ప్రదక్షిణ గురించి చెప్పే పాశురములు మూడు. అవి: ౦౧: తి.మొ.(7-10-2) "ఆకుళ్గోల్ ఐయమ్ ఒన్ఱు ఇన్ఱి.." ౦౨: తి.మొ.(10-1-5) "తొణ్డీర్ వమ్మిన్..." ౦౩: తి.మొ.(10-1-7) "మత్తిలమరణ్.."

**8.** ఆళ్వారు గోపికగా అనుగ్రహించిన దశకమేది? దీనికి కల మరొక పేరు ఏమిటి?
**జ.** ఆళ్వారు గోపికగా అనుగ్రహించిన దశకము తి.మొ.(10-3)"వేయ్మరు" దీనికి గల మరొక పేరు "కాలప్పూశల్"

**9.** చెలికత్తె అవస్థలో ప్రీతితో చెప్పే ఏకైక దశకమేది?
**జ.** చెలికత్తె అవస్థలో ప్రీతితో చెప్పే ఏకైక దశకము తి.మొ.(8-9)"కరుమాణిక్కమలై"

**10.** ఆళ్వార్ల చరమ ఉపదేశం చేసిన దశకమేది?
**జ.** ఆళ్వార్లు చరమోపదేశము తి.మొ.(10-5) "కణ్ణన్ కళలిణై"లో చేసారు.

**11.** "ఆళ్వార్ల కణ్ణినుణ్ శిఱుత్తాంబు" అని ఏ దశకానికి పేరు?
**జ.** "ఆళ్వార్ల కణ్ణినుణ్ శిఱుత్తాంబు" అని తి.మొ.(8-10)"నెడుమాఱ్కడిమై..." కి మరో పేరు.

**12.** "ఆళ్వార్ల తిరుప్పల్లాణ్డు" అని ఏ దశకానికి పేరు?
**జ.** "ఆళ్వార్ల తిరుప్పల్లాణ్డు" అని తి.మొ.(8-3)"అఙ్గుమిఙ్గుమ్" కి పేరు.

**13.** "కఱ్పార్" పాశురాలు అయోధ్యపరంగా ఆళ్వార్లు మఙ్గళాశాసనం చేసారని స్వామి ______ నిర్వాహం.
**జ.** "కఱ్పార్" పాశురాలు అయోధ్యపరంగా ఆళ్వార్లు మఙ్గళాశాసనం చేసారని స్వామి "కూరత్తాళ్వాన్ల" నిర్వాహం.

**14.** తిరుమంత్రంలో మూడు పదాలు తెలిపే తి.మొ.లు ఏవి?
**జ.** తిరుమంత్రంలో మూడు పదాలు తెలిపే తి.మొ.లు:- తి.మొ.(6-9) "నీరాయ్" తిరుమంత్రం వంటిది; తి.మొ.(6-10) "ఉలగముణ్డ" లో మరియు తి.మొ.(8-8) "కణ్గళ్" లో ప్రణవమైన 'ఓం' చెప్పారు; తి.మొ.(7-1) "ఉణ్ణిలావియ" లో మరియు తి.మొ.(8-9) "కరుమాణిక్కమలై" లో 'నమః' పద అర్థం తెలిపారు; తి.మొ.(8-10) "నెడుమాఱ్కడిమై" లో 'నమః అర్థార్థం' అనుగ్రహించారు; తి.మొ.(7-2) "కఙ్గలుమ్" లో, తి.మొ.(9-1) "కొణ్డపెణ్డీర్" లో మరియు తి.మొ.(9-3) "ఓరాయిరమ్" లో (బహువ్రీహి సమాస అన్వయంతో) 'నారాయణ' అర్థం విశదపరిచారు; తి.మొ.(9-2) "పణ్డైనాళాలే" లో ఆయ చతుర్థి అర్థమైన కైంకర్యం తెలిపారు.

**15.** ద్వయమంత్ర ప్రతిపాదితమైన దశకాలేవి?
**జ.** ద్వయమంత్ర ప్రతిపాదితమైన దశకములు:- తి.మొ.(6-10) "ఉలగముణ్డ" ద్వయమంత్రం వంటిది. విశేషించి ద్వయమంత్రంలో పూర్వభాగం చెప్పారు. తి.మొ.(9-2) "పణ్డైనాళాలే" లో ద్వయమంత్రంలోని శ్రీమత్ పద అర్థం తెలిపారు.

**16.** చరమశ్లోకార్థ వివరణ దశకాలేవి?
**జ.** చరమశ్లోకార్థ వివరణ దశకములు:- తి.మొ.(6-10) "ఉలగముణ్డ" చరమశ్లోకం వంటిది అని కూడా చెప్తారు. తి.మొ.(7-5) "కఱ్ఱార్" లో 10వ పాశురం "వార్త్తై అఱిపవర్.." లో చరమశ్లోక వైభవం చెప్పారు. తి.మొ.(10-4) "శార్వే" లో మరియు తి.మొ.(10-9) "శూళ్విశుమ్బు" లో కూడా చరమశ్లోక వైభవం తెలిపారు.

**17.** ఆళ్వార్లు "మాశుచః " అని సర్వేశ్వరుని ఓదార్చే తి.మొ. ఏది?
**జ.** ఆళ్వార్లు "మాశుచః" అని సర్వేశ్వరుని ఓదార్చే తి.మొ.(2-6) "వైగున్దా"

**18.** తి.మొ.లో మొట్టమొదటగా మఙ్గళాశాసనం చేసిన దివ్యదేశము, దశకము వ్రాయండి.
**జ.** తి.మొ.లో మొట్టమొదటగా మఙ్గళాశాసనం చేసిన దివ్యదేశము "తిరుమాలిరుఞ్జోలై"; దశకము తి.మొ.(2-10) "కిళరొళి".

**19.** పరాఙ్కుశ నాయిక "మడల్" అనే సాహస కృత్యం చేయాలనుకున్న దశకమేది?
**జ.** పరాఙ్కుశ నాయిక "మడల్" అనే సాహస కృత్యం చేయాలనుకున్న దశకము తి.మొ.(5-3)"మాశఱుశోది".

**20.** తిరుప్పావై "కూడారై" పాశురార్థానికి అన్వయమయ్యే తి.మొ. ఏది?
**జ.** తిరుప్పావై "కూడారై" పాశురార్థానికి అన్వయమయ్యే తి.మొ.(6-3) "నల్కురవుమ్".

**21.** ఆళ్వార్లు భగవంతునికి, భాగవతులకు మఙ్గళాశాసనం చేసిన దశకాలేవి?
**జ.** ఆళ్వార్లు భగవంతునికి తి.మొ.(4-5) "వీత్తిరున్దు" లోను, భాగవతులకు తి.మొ.(5-2) "పొలిగ" లోను మఙ్గళాశాసనం చేసారు.

**22.** పరాఙ్ముఖ నాయిక ప్రణయకోపాన్ని ప్రదర్శిస్తూ అలిగిన దశకమేది?
**జ.** పరాఙ్ముఖ నాయిక ప్రణయకోపాన్ని ప్రదర్శిస్తూ అలిగిన దశకము (6-2) "మిన్నిడై"

**23.** స్త్రీ భావనలో ఆళ్వార్లు అనుభవించిన మూడు అవస్థలు ______కు ప్రతిరూపాలుగా ______ గ్రంథంలో స్వామి ______ అనుగ్రహించారు.
**జ.** స్త్రీ భావనలో ఆళ్వార్లు అనుభవించిన మూడు అవస్థలు తిరుమంత్రములోని మూడు పదాలకు ప్రతిరూపాలుగా "ఆచార్య హృదయము" అనే గ్రంథములో స్వామి "అళగియ మణవాళ పెరుమాళ్ నాయనార్" అనుగ్రహించారు.

**24.** ఆళ్వార్లు అనుభవించిన మూడు అవస్థలు ఏ గుణాలను సూచిస్తాయి?
**జ.** ఆళ్వార్లు అనుభవించిన మూడు అవస్థలు:- ౦౧: తోళిమార్ అవస్థ (చెలికత్తె అవస్థ):- స్వామితో చేతనునకు గల సంబంధ జ్ఞానమును అనగా "అనన్యార్హ శేషత్వము (ప్రణవార్థము)"ను తెలుపుతూ నాయికకు ధైర్యాన్ని కలిగిస్తుంది. ౦౨: తిరుతాయార్ అవస్థ (తల్లి అవస్థ):- "అనన్యోపాయత్వము (నమః పద అర్థం)"ను తెలుపుతూ నాయికను స్వప్రయత్నం వీడి పరమాత్మ వచ్చే వరకు వేచి ఉండమని చెప్తుంది. ౦౩ : తలైమగళ్ అవస్థ (నాయిక అవస్థ):- "అనన్య భోగ్యత్వము (నారాయణాయ శబ్దార్థము)"ను అనగా ప్రాప్యమైన సర్వేశ్వరుని పొందాలనే త్వరను సూచిస్తున్నది.

**25.** ______ దశకానికి "సంగతి" లేదని స్వామి ______ నిర్వాహం.
**జ.** తి.మొ.(4-6) "తీర్ప్పారై" దశకానికి "సంగతి" లేదని స్వామి "ఎమ్బార్ల" నిర్వాహము.

**26.** దివ్యదేశయాత్ర నిర్విఘ్నంగా సాగాలంటే ______ పాశురాలు సేవించాలి.
**జ.** దివ్యదేశయాత్ర నిర్విఘ్నంగా సాగాలంటే తి.మొ.(5-9)"మానేయ్ నోక్కి" పాశురములు సేవించాలి.

**27.** ఉపాయాంతర స్పర్శ తొలగాలంటే ______ దశకము అనుసంధానం చెయ్యాలి.
**జ.** ఉపాయాంతర స్పర్శ తొలగాలంటే తి.మొ.(5-2) "పొలిగ" అనుసంధానం చెయ్యాలి.

**28.** అనుకున్న పనిలో విజయం సాధించాలంటే ______ తి.మొ. సేవించాలి.
**జ.** అనుకున్న పనిలో విజయం సాధించాలంటే తి.మొ.(7-4)"ఆళ్లి యెళ్లు" సేవించాలి.

**29.** భాగవత శేషత్వం కోసం ______ సేవించాలి.
**జ.** భాగవత శేషత్వం కోసం తి.మొ.(3-7)"పయిలుమ్ మరియు తి.మొ.(8-10)"నెఋమార్కడిమై" పాశురములను సేవించాలి.

**30.** ఆర్థికబాధలు, పాపాలు పోవాలంటే ______ తి.మొ. అనుసంధించాలి.
**జ.** ఆర్థికబాధలు, పాపాలు పోవాలంటే తి.మొ.(4-5)"వీత్తిరున్దు" తి.మొ. అనుసంధించాలి.

# <u>భగవద్విషయం - 9వ పత్తు పరీక్ష</u>

**1)** "మనం ఏ పని చేసినా అన్నీ కృష్ణయ్యకే సమర్పించాలి" అని తెలిపే పాశురం

అ) తి.మొ.(9-10-10) ఆ) తి.మొ.(9-7-10)

ఇ) తి.మొ.(9-1-10) ఈ) తి.మొ.(9-9-10)

**జ)** ఇ) తి.మొ.(9-1-10)

**2)** స్వామి నమ్మాళ్వార్లు తి.మొ.(9-2)లో ______ దివ్యదేశానికి మఙ్గళాశాసనం చేసారు.

అ) తిరుప్పుళిఙ్గుడి ఆ) నత్తమ్

ఇ) శ్రీవైకుణ్ఠం ఈ) ఇవన్నీ

**జ)** ఈ) ఇవన్నీ

**3)** "ఇన్నుయిర్" తి.మొ.లో ఆళ్వారునాయిక పక్షులతో దూతప్రేషణ చేసారు.

అ) అవును ఆ) కాదు

**జ)** ఆ) కాదు

**4)** ఆళ్వార్ల ప్రాప్యత్వరను తెలిపే తిరువాయ్మొళి ఏది?

అ) ఆళవందార్ తి.మొ. ఆ) అఱుక్కుమ్ వినై

ఇ) పెరియముతలియార్ తి.మొ. ఈ) ఇవన్నీ

**జ)** ఈ) ఇవన్నీ

**5)** తిరునావాయ్ లో "మునియోదర పొంగలి" అనే ప్రసాదం ప్రసిద్ధమైనది.

అ) అవును ఆ) కాదు

**జ)** ఆ) కాదు

**6)** పుష్పకైంకర్యం గురించి తెలిపే తిరువాయ్మొళి ఏది?

అ) మాలైనణ్ణి | ఆ) ఇన్నుయిర్
ఇ) ఓరాయిరమ్ | ఈ) మల్లికై

**జ)** అ) మాలైనణ్ణి

**7)** "పణ్డైనాళాలే" అనే తిరువాయ్మొళిలో ______ అనుగ్రహించారు.

అ) భోగ్యపాకత్వర | ఆ) ఆళ్వార్ల అనన్యగతిత్వం
ఇ) "ఆయ" చతుర్థి అర్థం | ఈ) ఇవన్నీ

**జ)** ఈ) ఇవన్నీ

**8)** "కొణ్డపెణ్డీర్" పాశురాలు సేవించినవారు ఆళ్వార్లకు ప్రాప్యమైనవారు.

అ) అవును | ఆ) కాదు

**జ)** అ) అవును

**9)** "ఓరాయిరమ్" తిరువాయ్మొళిలో ______ అనుగ్రహించారు.

అ) "నారాయణ" శబ్దార్థం | ఆ) వ్యాపకత్వం
ఇ) స్వామి సౌశీల్యం | ఈ) ఇవన్నీ

**జ)** ఈ) ఇవన్నీ

**10)** ఈ పాశురాలలో ఆళ్వార్లు పడే బాధను చూస్తే ముల్లోకాలలో ఎవరికైనా మనసు కరిగిపోతుంది.

అ) ఓరాయిరమ్ | ఆ) పణ్డైనాళాలే
ఇ) ఇన్నుయిర్ | ఈ) ఇవన్నీ

**జ)** ఇ) ఇన్నుయిర్

**11)** మన విరోధాలన్నీ పోవాలంటే ఏ పాశురాలు సేవించాలి?

అ) కొణ్డపెణ్డీర్ | ఆ) ఉరుకుమాల్
ఇ) మైయార్ | ఈ) మాలైనణ్ణి

**జ)** ఈ) మాలైనణ్ణి

**12)** "పరమపదంతో సమానమైనది తిరుమల" అని తెలిపే పాశురమేది?

అ) తి.మొ.(9-3-8) | ఆ) తి.మొ.(9-1-8)
ఇ) తి.మొ.(9-9-8) | ఈ) తి.మొ.(9-6-8)

**జ)** అ) తి.మొ.(9-3-8)

**13)** ఆళ్వార్లు పరాఙ్కుశ నాయికగా అనుగ్రహించిన తిరువాయ్మొళి ఏది?

అ) ఇన్నుయిర్ | ఆ) ఇవన్నీ
ఇ) మల్లికై | ఈ) ఎఙ్గానల్ల

**జ)** ఆ) ఇవన్నీ

**14)** తిరువాయ్మొళి భక్తులకు అమృతం వంటిది అని ఏ తి.మొ.లో తెలిపారు?

అ) ఉరుకుమాల్ | ఆ) ఇవన్నీ
ఇ) పణ్డైనాళాలే | ఈ) మైయార్ల

**జ)** ఈ) మైయార్ల

**15)** ఆళ్వార్లు నైచ్యానుసంధానం చేసిన పాశురమేది?

అ) తి.మొ.(9-9-10) | ఆ) తి.మొ.(9-2-10)
ఇ) తి.మొ.(9-1-10) | ఈ) తి.మొ.(9-3-10)

**జ)** ఆ) తి.మొ.(9-2-10)

**16)** ఈ తిరువాయ్మొళికి "మాలైప్పూశల్" (సంధ్యాకాలపు పోరాటం) అని కూడా పేరు.

అ) మల్లికై　　ఆ) కొణ్డపెణ్డీర్

ఇ) మాలైనణ్ణి　　ఈ) ఒరాయిరమ్మ

**జ)** అ) మల్లికై

**17)** శ్రియఃపతి శంఖచక్రధారిగా ఆళ్వార్లకు దర్శనమిచ్చిన తిరువాయ్మొళి ఏది?

అ) తి.మొ.(9-10)　　ఆ) తి.మొ.(9-6)

ఇ) తి.మొ.(9-4)　　ఈ) తి.మొ.(9-1)

**జ)** ఇ) తి.మొ.(9-4)

**18)** ఈ ఒక్క దివ్యదేశం సేవిస్తే 4 దివ్యదేశాలను దర్శించిన ఫలితం లభిస్తుంది.

అ) తిరుమూళిక్కళమ్　　ఆ) తిరుమాలిరుఞ్జోలై

ఇ) తిరుక్కణ్ణపురమ్　　ఈ) తిరుమల

**జ)** అ) తిరుమూళిక్కళమ్

**19)** లక్ష్మీదేవిని గురించి ప్రస్తావించిన పాశురమేది?

అ) తి.మొ.(9-7-6)　　ఆ) తి.మొ.(9-4-1)

ఇ) తి.మొ.(9-3-6)　　ఈ) ఇవన్నీ

**జ)** ఈ) ఇవన్నీ

**20)** దేహబంధువులను కాక సకలవిధ బంధువైన పరాత్పరుని ఆశ్రయించమని ఉపదేశించే తిరువాయ్మొళి ఏది?

అ) కొణ్డపెణ్డీర్　　ఆ) ఒరాయిరమ్

ఇ) ఉరుకుమాల్　　ఈ) మాలైనణ్ణి

**జ)** అ) కొణ్డపెణ్డీర్

**21)** "ఆరుయిర్ పట్టదు ఎనదుయిర్ పట్టదు" అంటూ తాము పడిన బాధ ఇంకెవ్వరూ పడలేదంటూ ఆళ్వార్లు వాపోయిన పాశురం.

అ) తి.మొ.(9-5-9) ఆ) తి.మొ.(9-9-9)
ఇ) తి.మొ.(9-6-9) ఈ) తి.మొ.(9-2-9)

**జ)** ఇ) తి.మొ.(9-6-9)

**22)** పరమాత్మను మనం ఎలా ఆశ్రయించాలి?

అ) ప్రేమ ఆ) భక్తి
ఇ) భయం ఈ) కోరికలతో

**జ)** అ) ప్రేమ

**23)** ఆళ్వార్లు "మాగవైకున్దమ్ కాణ్బదఱ్కు..." అంటూ పరమపదం సేవించాలని పరితపించే పాశురమేది?

అ) తి.మొ.(9-10-7) ఆ) తి.మొ.(9-6-7)
ఇ) తి.మొ.(9-1-7) ఈ) తి.మొ.(9-3-7)

**జ)** ఈ) తి.మొ.(9-3-7)

**24)** లక్ష్మీదేవికి ప్రత్యేక సన్నిధి కల మలైనాడు దివ్యదేశమేది?

అ) తిరునావాయ్ ఆ) తిరువాట్టార్
ఇ) తిరువనన్తపురమ్ ఈ) తిరుచిత్తార్ఱ

**జ)** అ) తిరునావాయ్

**25)** శ్రీభూనీళాదేవులు ముగ్గురినీ కీర్తించిన తిరువాయ్మొழி ఏది?

అ) ఎజ్ఞానల్ ఆ) ఉరుకుమాల్
ఇ) కొణ్డపెణ్డీర్ ఈ) అఱుక్కుమ్ వినై

**జ)** ఈ) అఱుక్కుమ్ వినై

**26)** "మైయార్ కరుమ్ కణ్ణి..." పాశురంలో ద్వయ మంత్రార్ధాన్ని అనుగ్రహించారు.

అ) అవును ఆ) కాదు

**జ)** అ) అవును

**27)** ఈ క్రింది వాటిలో గొప్ప వ్యసనమేది?

అ) జూదం ఆ) చదరంగం

ఇ) శ్రీకృష్ణగుణానుభవం ఈ) ఇవన్నీ

**జ)** ఇ) శ్రీకృష్ణగుణానుభవం

**28)** ప్రపన్నుల విషయంలో కుల మత జాతి లింగ ఇత్యాది బేధములు చూడకూడదని ______ తెలుపుతుంది

అ) నమ్పాడువాన్ వైభవం ఆ) కైశిక మహాత్మ్యం

ఇ) ఇవన్నీ ఈ) వైష్ణవనమ్బి వైభవం

**జ)** ఇ) ఇవన్నీ

**29)** ఈ నవమ శతకంలో మొదటి మూడు తి.మొ.లలో చరమశ్లోక అర్ధాన్ని తెలిపారు.

అ) అవును ఆ) కాదు

**జ)** ఆ) కాదు

**30)** పరశురామునిచే ప్రతిష్ఠితమైన దివ్యదేశమేది?

అ) తిరుమూళిక్కళమ్ ఆ) తిరునావాయ్

ఇ) తిరుక్కాట్కరై ఈ) ఇవన్నీ

**జ)** ఇ) తిరుక్కాట్కరై

భాగవతుల సంతోషం కోసం మాకు తోచిన ఈ కైంకర్యాన్ని మీకు సమర్పిస్తున్నాము. ఏమైన తప్పులు ఉంటే మావిగా భావించి, ఒప్పులు ఉంటే పద్మజ అమ్మగారివిగా భావించి, మీ యొక్క సహకారాన్ని మాకు అందించి, మమ్మల్ని ఆశీర్వదించండి.

*- Bhavana Lakshmi Chunduru &*
*Vamsidhar Chunduru*